

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 8 సెప్టెంబర్ 2025

పేజీలు 12


## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార మిగతా 8లో..



## ఘనంగా టేబుల్ టెన్నిస్ ప్రారంభం

క్రీడాకోటాను 3 శాతం పెంచిన ఘనత కూటమిదే : ఎమ్మెల్యే ఆరణి 3లో..






# ఆక్రమణలో నెర్రి కాలువ..

- డ్రైనేజి కాలువగా ఉన్న పంట కాలువ ..
- చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు..





**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట, దొరవారి సత్రం, తడ మండలాల పరిధిలోని సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, మండలాల రైతుల కోసం కాళంగి నది నుండి నీటిని నెర్రి కాలువ కు విడుదల చేస్తారు. ఆ నీటితో రైతులు పంట పొలాలకు ఉపయోగించు కుంటారు. అయితే ఆ నెర్రి కాలువ ఆక్రమణలకు గురై కాలువ కాస్త కుదించుకు పోయింది. చర్చికి సంబంధించిన స్థలాలు బారెడు కొని జానడు నెర్రి కాలువను ఆక్రమించు కొని హెూటల్ యజమానులు దర్జాగా నిర్మాణాలు చేపట్టినప్పటికి అందు బాటులో ఉన్న ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారు అన్న విమర్శలు రైతులు నోట వినిపిస్తున్నాయి. నెర్రి కాలువ ను ఆక్రమణ దారుల నుండి విడిపించి రైతులకు న్యాయం చేయాలని గతంలో ఎన్నో సార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ వెర్రి కాలువ వినాయగుడి బ్రిడ్జికి పడమర, దక్షణం, ఇరువైపుల బడా నేతలు ఆక్రమించి భవ నాలు నిర్మించినప్పటికి అధికారులు మాత్రం నెర్రి కాలువకు సంబందించి ఇప్పటికి కొలతలు చేపట్టక పోవడం విశేషం. రైతులు సాగు నీటి కోసం ప్రతి సారి గగ్గోలు పెడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఆక్రమణ పై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పంట కాలువ కాస్తా డ్రైనేజి కాలుగా మారి చెత్తతో పేరుకు పోయి నప్పటికి అధికారులు మాత్రం పూడికను తొలిగించే ప్రయత్నం చేపట్టడం లేదని రైతులు వాపోతున్నారు. గతంలో కురిసిన బారీ వర్షాలకు లూథరన్ చర్చి కాంపౌండ్ వెనక బాగాన గండి పడి చర్చకి సంబందిన కమ్యూనిటీ హాలు దెబ్బ తినడంతో చర్చి ఫాదర్ నాయకులకు, అధికారులకు విన్నవించు కోవడంతో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో నిదులు మంజూరు చేయడంతో పనులు చేపట్టారు. ఇక నైనా సంబందిత అధికారులు చొరవ తీసుకుని ఆక్రమణలో ఉన్న కాలువను స్వాధీనం చేసుకుని కాలువలో పేరుకు పోయిన చెత్తను తొలిగించి రైతులకు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

## శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న రాష్ట్ర ప్లానింగ్ అధికారి



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం నగరం చెరువు వద్ద వెలసిన శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వా మి ఆదివారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, శ్రీనివాసులు మంగళగిరి డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వారు ఆలయాన్ని సందర్శించి అనంతరం తీర్థప్రసాదాలు ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండ పాణి మొదలియార్ అందజేశారు. ఇతని వెంట ప్లానింగ్ అధికారి బాలసుబ్రమణ్యం దేవేంద్ర పిల్లై రాజ్ కుమార్ విచ్చేసి దర్శన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు వారికి ఆలయ కమిటీ తరఫున ఘనంగా సత్కరించినారు.

## కోదండరాం స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతం పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం పంచాయతీ బౌండ్ వీధి వెలసినశ్రీ హనుమత్ లక్ష్మణ సీతా సమేత శ్రీ కోదండ రామ స్వామి ఆలయము నందు ఆదివారం ఆల యంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కేతు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతము వైభవంగా వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతిరోజు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## గ్రహణం సందర్భంగా వేణుగోపాలస్వామి ఆలయం మూత



**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు నుంచి సోమవారం ఉదయం5 30 గంటల వరకు ఆలయ ముసి వేస్తున్నట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. తిరిగి సోమవారం దర్శనం ఉంటుందని తెలిపారు.

## పెద్దపంజాణిలో నేటి నుండి యూరియా పంపిణీ

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండల రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి హేమలత తెలిపారు. నేడు శంకరరాయల పేట, రాజుపల్లి, బట్టందొడ్డి, తుర్లపల్లి, కొలతూరు, లింగాపురం పెద్దపంజాణి లలో, 9వ తేదీ వీరపల్లి, నాగిరెడ్డిపల్లి, పెద్దకాప్పల్లి లలోని రైతు సేవ కేంద్రాలలో యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.వరి పంట పిలకలు పెట్టే దశలో ఎకరా 1కి 30 కిలోగ్రాములు యూరియా మాత్రమే అవసరమని, వరి సాగు చేసి యూరియా అవసరం ఉన్న రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారూ పాసు బుక్, మొబైల్ ఫోన్ తో రైతు సేవ కేంద్రాలలో సంప్రదించాలన్నారు.

## యూరియాను సక్రమంగా వినియోగించుకోవాలి-ఏవో



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రైతులు యూరియాను సక్రమంగా వినియోగించుకోవాలని వెదురుకుప్పం వ్యవసాయ అధికారిని వనిత రైతులను కోరారు. వెదురుకుప్పం మండలంనకు సంబంధించి యూరియా నిల్వలు అన్ని రైతు సేవా కేంద్రాలను క్లస్టర్లుగా విభజించి రైతు సేవా క్లస్టర్లకు యూరియాను సరఫరా చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆళ్ల మడుగు 6.75 మెట్రిక్ టన్నులు, బొమ్మెపల్లి కి 6.75 మెట్రిక్ టన్నులు, వెదురుకుప్పం, బ్రాహ్మణపల్లి, పెరుమాళ్ళపల్లి లకు 13.5 మెట్రిక్ టన్నులు, పాత గుంట, నల్ల వెంగనపల్లి, జక్కీ దొనకు 13.5 మెట్రిక్ టన్నులు, కొమరగుంట, పచ్చికాపలం, మాంబేడు లకు 13.5 మెట్రిక్ టన్నులు, తిరుమలయ్య పల్లి కి 6.75 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని ఆమె తెలిపారు. యూరియా కావలసినటువంటి రైతులు వారి యొక్క ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ పుస్తకం తీసుకుని రైతులకు అందుబాటులో ఉన్నటువంటి రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి యూరియాను కొనుగోలు చేసుకోవాలని కోరారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలని ఆమె కోరారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా వార్షికోత్సవ సంబరాలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంక్ 120 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ఖాతాదారులతో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నరసింహారెడ్డి, బ్యాంక్ సిబ్బంది లీనా, మౌనిక, ఉమా, శ్రీనివాసులు, మోహన్ ,విజయ్, నాగ ,వినోద్, సతీష్, బిఎస్ఏ హేమ్ కుమార్, ఖాతాదారులు పాల్గొన్నారు. బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ.... గత 120 సంవత్సరాలు ఖాతాదారులకు మా బ్యాంకు చాలా ఉపయోగపడిందని, అలాగే ఖాతాదారులు కలలు నెరవేరుస్తున్న మా బ్యాంకు సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు. ఈ విజయాన్ని కారణమైన ఖాతాదారులకు ప్రతేక ధన్యవాదాలు తెలిపారు.

## నవోదయ ప్రవేశాల దరఖాస్తులకు 23 వరకు గడువు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** 2026-27 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో 6వ, 9వ తరగతిలో నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు ఈనెల 23వ తేదీ చివరి గడువుగా నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు విడుదల చేసింది. గతంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ.. విశ్వంలో నవోదయ ప్రవేశాలకు శిక్షణ పొందిన ఎంతో మంది 100 శాతం సీట్లు సాధించారని తెలిపారు. పోటీ పరీక్షలకు సంబంధించిన వివరాలుకు ఈ క్రింది 8688888802, 93999 76999 సంప్రదించాలని కోరారు.

# లైఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ మోడల్ వర్సిటీగా పద్మావతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసే ప్రక్రియలో పద్మావతి మహిళా యూనివర్సిటీ నోడల్ విద్యాసంస్థగా మారడం అభినందనీయమని విసి ఉమ తెలిపారు. పీఎం ఉష సహకారంతో జీవన నైపుణ్యాలపై మూడు రోజుల సదస్సు ఆదివారం బోధనా సిబ్బందికి ధృతి హాల్లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆమె ఉపకులపతి ప్రొఫెసర్ ఉమ వెన్నం హాజరై మాట్లాడుతూ చాలామంది విద్యార్థులు జీవన నైపుణ్యాలను అలవర్చుకోవడంలో వెనకబడి ఉన్నారని, నిమ్హాన్స్ కొలాబరేషన్ తో లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ రాష్ట్రమంతా అందించడానికి మహిళా యూనివర్సిటీని ఈ విషయంలో నోడల్ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అలాగే మాజీ రిజిస్టర్ సీనియర్ కన్సల్టెంట్ నిమ్హాన్స్ డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ జీవన నైపుణ్యాలు అంటే ఏమిటి వీటి ప్రాముఖ్యత నేటి విద్యార్థులు బాలబాలికలు వీటి విషయంలో ఎలా వెనుకబడి ఉన్నారో కుటుంబాలనే పద్యం ఎలాంటి పాత్రపై వివరించారు. డాక్టర్ సంజీవ్ కుమార్ ట్రైనీలతో వివిధ రకాల ప్రక్రియల చేయించారు. రిజిస్టర్ ప్రొఫెసర్ రజిని, పీ.ఎం.ఉష కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వాణి సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జాన్ సుష్మా, డాక్టర్ భార్గవి, 38 మంది ఎస్.పి.ఎం.వి.వి. బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## నగరి గంగ జాతర - గరిగ ఉత్సవం ప్రారంభం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి గంగ జాతర సాంప్రదాయ ఆచార వ్యవహారాల్లో భాగంగా గంగమ్మ తల్లికి ప్రీతికరమైన గరిగ ఉత్సవం ఆదివారం ఉదయం 8 తలారి వీధి గంగమ్మ గుడి వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆదివారం నుండి నగరి పట్టణం పురవీధులలో గంగమ్మ గరిగ ఊరేగింపు జరుగుతుంది.





# డీఏ మంజూరు చేయండి

- ఉద్యోగుల వైపు ప్రభుత్వం అడుగులు వేయాలి
- పీఆర్సీ కమిషనర్ నియామకం పెండింగ్ బిల్లులపై చర్యలు తీసుకోండి
- ఏపీ ఎన్‌జీజీవో అధ్యక్షులు, ఏపీ జేఏసీ ఛైర్మన్ ఎ.విద్యాసాగర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులు నిర్మాణాత్మక సహకారం అందిస్తున్నారని, గత ప్రభుత్వం ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసిందని, అయితే కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు దసరా కానుకగా డీఏ మంజూరు చేయాలని ఏపీ ఎన్‌జీజీవో అధ్యక్షులు, ఏపీ జేఏసీ ఛైర్మన్ ఎ.విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు. ఎల్ఐసి రోడ్డులోని ఎన్జీవో హోమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశం అనంతరం విద్యాసాగర్ మీడియాతో మాట్లాడారు. ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన డీఏ మంజూరు కావడం లేదని, ఇప్పటికే నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులు తమకు రావాల్సిన బకాయిల విషయంలోగానీ అపరిష్కృతంగా ఉన్న సమస్యలనుగానీ పరిష్కరించాలని వత్తిడి చేయలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదేమో అన్న ఆందోళనలో ఉద్యోగులు ఉన్నారని పేర్కొన్నారు. 25 నెలలు గడుస్తున్నా వేతన సవరణ కమిషన్ వేయకపోవడంపై ఉద్యోగుల్లో అసంతృప్తి ఉందన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు న్యాయం జరిగేలా తక్షణమే కొత్త కమిషనర్ నియామకం చేపట్టాలన్నారు. వీటితోపాటుగా రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, సరెండర్ లీవ్ మొత్తాలు మొదలైనవి తక్షణమే విడుదల చేయాలన్నారు. జూన్ 2014 లోపు నియమించబడి మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అడుగులు వేయాలన్నారు ఏపీ ఎన్జీవో రాష్ట్ర సంఘం డిమాండ్ మేరకు ప్రభుత్వం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిరహించడం జరిగిందన్నారు.

### జిల్లా అడహాక్ కమిటీ ఏర్పాటు

తిరుపతి జిల్లా సమావేశంలో జిల్లా ఆడహాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఛైర్మన్ గా యస్ సురేష్ బాబు, కోకన్వీనర్ గా సి రఘు, కోశాధికారి గా వి.లలిత కుమార్, కమిటీ సభ్యులుగా చెంచు రత్నం పణీంద్ర జనార్ధనయ్య ఉపాధ్యక్షులుగా శవణ్ కుమార్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు,,రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్,కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు యం పెంచల్ రావు, జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ, తిరుపతి తాలూకా అధ్యక్షులు యస్ సురేష్ బాబు, కార్యదర్శి బాలాజీ మరియు జిల్లా నాయకులు అన్ని తాలూకా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మహిళ అభ్యుదయ సేవా సంఘం, డిఎన్ఆర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యం లో న్యూ ఇందిరా నగర్ లో నిర్వహించి న మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాపూర్ ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్ టి వి నగర్‌లో పారిశుద్ధి కార్మికులు నివసిస్తున్నారని, ఈ ప్రాంతంలో ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, లేని పక్షంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. నిరంతరం నగర ప్రజల శ్రేయస్ కోసం శ్రమిస్తున్న పారిశుద్ధి కార్మికులు దేవుడితో సమానమని చెప్పారు. సమాజానికి నిరంతరం కృషి చేస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎన్ ఆర్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది, మహిళా సంఘం ప్రెసిడెంట్ సరళ కుమారి, వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ, ట్రెజరర్ మర్లపాటి శాలిని, ప్రభ, ప్రజలు పాల్గొన్నారు.

## యాదమరిలో నేడు యూరియా పంపిణీ

**యాదమరి, మేజర్ న్యూస్:** యాదమరి మండలంలోని నేడు యూరియా పంపిణీ జరగనుందని ఏఓ దీప చెప్పారు.మండల పరిధిలోని బోదగుట్టపల్లి, 184 గొల్లపల్లి ఆరేస్కెలో ఉదయం నుంచి రైతులకు యూరియా అందించనున్నమని అన్నారు. అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాసుపుస్తకంతో పాటూ ఆధార కార్డు తీసుకురావాలని పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని మిగిలిన చోట్ల యూరియా పంపిణీ జరుగనున్నదని తెలిపారు.

## చండీహోమం అనంతరం చంద్రగ్రహణం సందర్భంగా బోయకొండ గంగమ్మ దేవస్థానం మూసివేత



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు పౌర్ణమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు భక్తి శ్రద్దలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం ఆధ్వర్యం లో జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు చండీహోమం విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం అమ్మవాని ఆలయాన్ని గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు అధికారులు మూసివేసారు. సోమవారం ఉదయం ఐదు గంటలకు ఆలయ ప్రాంగణంలో శుద్ధిచేసిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తామని ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉప కమీషనర్ ఏకాంబరం తెలియజేశారు.

## నారాయణలో రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్




**గూడూరు, మేజర్ న్యూస్** ఆంధ్ర చెస్ అసోసియేషన్ తిరుపతి చెస్ అసోసియేషన్ సహకారంతో, రాయ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆదివారం గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ లో రాష్ట్రం మొత్తం లోని వివిధ జిల్లాల నుంచి మొత్తం 194 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. టోర్నమెంట్ డైరెక్టర్ గా షేక్ షరీఫా, చీఫ్ అర్బిటర్ గా బాలాజీ చౌదరి వ్యవహరించారు. ముఖ్య అతిథిలుగా గూడూరు డిఎస్పీ గీతాకుమారి విజేతలకు బహుమతులు అందించారు. ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ రవి ప్రసాద్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఫణి కుమార్, రాయ్ చెస్ అకాడమీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ అజీజ్, తిరుపతి చెస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస సూరి, గూడూరు చెస్ అసోసియేషన్ అధ్యక్షులు నరేంద్రనాథ్ చౌదరి, కార్యదర్శి రవిబాబు పాల్గొన్నారు. అర్బిటర్లుగా మౌనిక, ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, విష్ణు, ఎస్ఆర్ దినేష్, రవి కుమార్, మోహన్, వసీమ్, హసీనా, సునీత వడ్లమూడి వ్యవహరించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల 2వ జిల్లా మహాసభ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట వేదనపర్తి సుందర్ రామిరెడ్డి భవన్ సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల రెండో జిల్లా మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రంగాల్లో అన్నిట్లో కల్లా మిడ్ డే మీల్స్ రంగం ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ మిడ్ డే మీల్స్ వారిని పట్టించు కోకపోవడం విడ్డూరంగా ఉందని అతి తక్కువ జీతంతో పనిచేస్తున్నా అయినా వారిపై రాజకీయ వేధింపులు అధికంగా ఉన్నాయని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మునిరాజా శివకవి ముకుంద మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాటలు చేసి సమస్యలు సాగు చేసుకోవాలని అందుకే ఈ మహాసభ వేదిక చేసుకుని సమస్యలపై పోరాడే అందుకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని నూతన కమిటీని ఏర్పాటు చేశారు 13 మందితో ఏర్పాటు చేశారు కార్యదర్శు గా కే విజయమ్మ అధ్యక్షులు ఎస్.కె పజీరియా ట్రెజరరు కే వాణిమ్మ ఉపాధ్యక్షులు జయమ్మ కళ్యాణి సహాయ కార్యదర్శులుగా సుగుణమ్మ లక్ష్మి మల్లికార్జున్ వెంకటేశ్వర్లు ప్రమీలమ్మ భారతి నిర్మలమ్మ విమలమ్మ ముఖ్య అతిథులుగా ప్రాజెక్ట్ కార్యదర్శి నెలవల శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టేబుల్ టెన్నిస్ ప్రారంభం

- క్రీడాకోటాను 3 శాతం పెంచిన ఘనత కూటమిదే : ఎమ్మెల్యే ఆరణి
- క్రీడాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం : శాప్ ఛైర్మన్ రవి నాయుడు




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. క్రీడాకారులకు భరోసా కల్పించేలా ఉద్యోగాల్లో క్రీడ కోటాను రెండు నుంచి మూడు శాతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెంచడం శుభ పరిణామం అని తెలిపారు. బిడి వరలక్ష్మీ మెమోరియల్ మూడవ రాష్ట్రస్థాయిలో టేబుల్ టెన్నీస్ టోర్నమెంట్ ను ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, టిడిపి తిరుపతి రూరల్ మండలధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిడి సుధా యాదవ్ తల్లి జ్ఞాపకార్థం అండర్ 11,13,15 ఏళ్ళ బాల బాలికల టేబుల్ టెన్నీస్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ పోటీలో రాష్ట్రవ్యాప్తంగా 110 జట్లు పాల్గొన్నాయి. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, శాప్ ఛైర్మన్ రవి నాయుడులు, ఎమ్మెల్యే పులివర్తి నాని, బిడి సుధా యాదవ్ రెండు జట్లుగా ఏర్పడి టెబుల్ టెన్నీస్ కొద్ది సేపు ఆడారు. తమ పిల్లలు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా తల్లితండ్రులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. క్రీడాకారులకు మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహకాలు భారీగా పెంచిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదని శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు చెప్పారు. రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యానగరమైన తిరుపతిని క్రీడానగరంగా మారుతుందని స్పష్టం చేశారు. బిడి సుధా యాదవ్ తన తల్లి జ్ఞాపకార్థం టేబుల్ టెన్నీస్ టోర్నీ నిర్వహించడాన్ని అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. బిడి సుధా యాదవ్ తన సొంత డబ్బులతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం గొప్పవిషయమని శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు అన్నారు. తన తల్లి జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తిరుపతి జిల్లా టేబుల్ టెన్నీస్ అధ్యక్షులు బిడి సుధాయాదవ్ తెలిపారు. రాజకీయాలతోపాటు క్రీడల్లోనూ తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎస్ డిఓ శశిధర్, కత్తి సుధా గౌడ్, శ్రీనివాసులు, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, కూటమి నాయకులు, క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈనెల 9న వైసీపీ ఆధ్వర్యంలో రైతు పోరు

**గూడూరు, మేజర్ న్యూస్** అన్నదాతల కష్టాలపై రైతు పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ని గూడూరు లోని సనత్ నగర్ నందు గల నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ,గూడూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ మేరుగ మురళీధర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో రైతులు పడుతున్న ఇబ్బందులను గురించి మెరుగ మురళీధర్ మీడియా తో మాట్లాడం జరిగింది. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటుగా అన్నదాతలు పాల్గొని జయప్రదం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమములో గూడూరు పట్టణ అధ్యక్షులు, మండల కన్వీనర్లు,గూడూరు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# వ్యవసాయశాఖ కార్యాలయానికి తాళం తీసేదెప్పుడో ?

- రైతులకు అందుబాటులో లేని వ్యవసాయ శాఖ సేవలు
- తెరుచుకొని వ్యవసాయ శాఖ కార్యాలయం
- కార్యాలయం ఎదుట చెత్తాచెదారం
- ఎన్నో నెలలు గడుస్తున్నా గాడిన పడని నిర్వహణ
- పర్యవేక్షణ అంతంతమాత్రమే
- నియంత్రణ లేక ఇష్టారీతిన వ్యవహరిస్తున్న అధికారులు
- కార్యాలయం తెరుచుకోకపోవడం సమయానికి రాకపోవడంతో రైతులకు అవస్థలు



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి వ్యవసాయ కార్యాలయానికి ఎప్పుడూ తాళం వేసే ఉంటుందని పలువురు రైతులు గగ్గోలు పెడుతున్నారు. మండల కేంద్రంలోని రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడానికి ప్రభుత్వం లక్ష రూపాయలు ఖర్చుపెట్టి మండల వ్యవసాయ శాఖ కార్యాలయాలు నిర్మించిన అధికారులు మాత్రం కార్యాలయానికి తాళాలు వేసి రైతులకు న్యాయం మాత్రం జరగడం లేదు. ఆ కార్యాలయం అయితే ఎప్పుడు తెరుచుకుంటాయో ఎవరికీ తెలియదు. ఓజిలి మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయం కొన్ని నెలలుగా మూసివేశారు. వ్యవసాయ శాఖ కార్యాలయం కనీసం తలుపు కూడా తీయకపోవడం, పరిసరాలు శుభ్రపరచుకోకపోవడం శోచనీయమని అనుకుంటున్నారు. పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేసే అధికారులు ఆవరణలో చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉండడం కొసమెరుపు. వ్యవసాయ శాఖ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నో నెలలుగా తెచ్చుకున్న దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

కొన్ని నెలలుగా వ్యవసాయ కార్యాలయానికి తాళాలు వేసి తీసిన దాఖలాలు. కార్యాలయ ఉనికి తెలిపే బోర్డు కూడా లేకపోవడం గమనార్హం. వ్యవసాయ కార్యాలయానికి తాళం వేసి ఉండటంపై చుట్టుపక్కల కార్యాలయాల సిబ్బందిని అడిగితే వ్యవసాయ శాఖాధికారి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో తెలియదని పలువురు చెబుతున్నారు. వ్యవసాయ అధికారి, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో నిత్యం నరకం చూస్తున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అందుబాటులో ఉండాల్సిన వ్యవసాయ అధికారి, సిబ్బంది లేకపోవడంతో కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే రైతులు అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారి లేకపోయినప్పటికీ సిబ్బంది అయినా కార్యాలయంలో అందుబాటులో ఉండాలని, కార్యాలయానికి వచ్చే రైతుల సందేహాలను నివఅత్తి చేయాల్సిన వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయాధారిత మండలంలో వ్యవసాయాధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉండటం సమంజసం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరికొద్ది రోజుల్లో సీజన్ ప్రారంభం కానుందని, ముందస్తుగా రైతులకు సలహాలు, సూచనలు అందించాల్సిన వ్యవసాయ అధికారులు కానరాకపోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కలుగజేసుకొని సమస్యను పరిష్కరించి మేలు చేకూర్చాలని పలువురు రైతులు ముక్త కంఠంతో కోరుతున్నారు. ఆగస్టు 15న వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు జెండా ఎగురవేయకపోవటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ జెండా ఎగరవేయలేకపోవడం, కనీసం తలుపు కూడా తెరవకపోవడం అవమానించినట్లే అని పలువురు నాయకులు, పౌరులు భావిస్తున్నారు. భారతదేశం గర్వించే విధంగా స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న ఈ పండగ రోజు వ్యవసాయ శాఖ కార్యాలయం కనీసం తలుపు కూడా తీయకపోవడం, పరిసరాలు శుభ్రపరచుకోకపోవడం శోచనీయమని అనుకుంటున్నారు. వ్యవసాయ శాఖ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నో నెలలుగా తెచ్చుకున్న దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10లక్షలు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు తిరుపతికి చెందిన తిరుపతి తిరుమల హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి నాగార్జున నాయుడు ఆదివారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. తిరుమల శ్రీవారి ఆలయం లోని రంగనాయకుల మండపంలో అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరికి ఈ మేరకు దాత చెక్కును అందజేశారు.

## విద్యార్థులు లక్ష్య సాధన పై దృష్టి సారించాలి

### రిటైర్డ్ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ కె. బాలవీరా రెడ్డి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యసాధన పై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రిటైర్డ్ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె. బాలవీరా రెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని స్థానిక ఇరువారం నందు గల బాల త్రిపుర సుందరి కళ్యాణ మండపం నందు సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల రెండవ గ్రాడ్యుయేషన్ డేను యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె.చీఫ్ అతిథి ప్రొఫెసర్ కె. బాలవీర రెడ్డి గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశ నిర్మాణానికి సమర్థవంతంగా తోడ్పడాలని కోరారు. యూనివర్శిటీ నామినీ ప్రొఫెసర్ బి. చైర్‌పర్సన్ కె.రంగనాథం, కెరీర్ అభివృద్ధికి సహాయపడే ఏ రంగంలోనైనా సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం కష్టపడి పనిచేయడం ద్వారా విద్యార్థుల శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వెంకటచలపతి మాట్లాడుతూ గత సంవత్సరంలో విద్యార్థులకు , మౌలిక సదుపాయాల పురోగతులు కళాశాల సాధించిన విజయాలను హైలైట్ చేస్తూ వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం యూజీబీజీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పథకాలను, డీ.కే. అది కేశవులు, డీకే సత్యప్రభ, శ్రీ కళా రత్నం ట్రస్ట్ తిరుపతి వారి అక్కడమిక్ ఎక్సలెన్సీ అవార్డులతో పాటు డిఏ కల్బజా మేనేజింగ్ ట్రస్టీ శ్రీనివాస్ ట్రస్ట్, వైదేహి అకాడమిక్ ఎక్సలెన్సీ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీటమ్స్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వేడుకగా చండీహెూమం

### చండీ హెూమంలో పాల్గొని గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భాద్రపద పౌర్ణమి సందర్భంగా శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఆదివారం చండీహెూమం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో అర్చకుల వేద మంత్రోచ్ఛరణల నడుమ చండీహెూమం శాస్త్రోక్తంగా చేపట్టారు. ఉదయం 8.45 గంటలకు ఆరంభమైన చండీ హెూమం 11.30 గంటలకు చేపట్టిన పూర్ణాహుతితో పరిసమాప్తమైంది. ఈ చండీ హెూమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్ధలతో కొలిచి పూజలు చేశారు. హెూమంలో పాల్గొన్న భక్తులందరికి పసుపు, కుంకుమ, గాజులు ప్రసాదం పంపిణీ చేశారు.

**చండీ హెూమంలో ఎమ్మెల్యే, శాప్ చైర్మన్...** శ్రీతాతయ్య గుంట గంగమ్మను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, శాప్ చైర్మన్ రవి నాయుడు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆరణికి ఆలయ ఈవో జయకుమార్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ తరువాత ఆలయంలో భాద్రపద పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన చండి హెూమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, శాప్ చైర్మన్ రవి నాయుడు పాల్గొని గంగమ్మ ఆశీస్సులు అందుకున్నారు. ఇందులో ఆలయ ఈవో ఏ.జయ కుమార్, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి టిడిపి నగర ప్రధాన కార్యదర్శి మైనర్ మహేష్ యాదవ్, కూటమి నాయకులు దొడ్డ రెడ్డి రామకృష్ణారెడ్డి, ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## దాతల సాయంతో గంగమ్మ ఆలయానికి రూ.50 లక్షల భూమి కొనుగోలు





### ఆలయ అభివృద్ధికి సహకరించండి.. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయంకు భూమిని దాతల సాయంతో కొనుగోలు చేశారు. ఆలయంలోని వినాయకుని గుడిని ఆనుకుని ఉన్న ముప్పయ్ ఒకటిన్నర అంకనాల ప్రైవేట్ భూమిని యాభై లక్షలకు కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించిన అగ్రిమెంట్‌ను గంగమ్మ తల్లి వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఈఓ జయకుమార్ లు ఉంచి పూజలు నిర్వహించారు. మొత్తం యాభై లక్షలకు గాను 25 లక్షల రూపాయలను అడ్వాన్స్ గా ఇచ్చారు. అడ్వాన్స్ మొత్తాన్ని రాయలసీమ విద్యాసంస్థల అధినేత లావణ్య ఆనంద్ రెడ్డి, కవిత, మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు తలా ఐదు లక్షల వంతున అందించారు. మిగిలిన 25లక్షలను ఇచ్చేందుకు దాతలు ముందుకు వచ్చారని త్వరలోనే నగదు మొత్తం చెల్లిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆలయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ భూమిని కొన్నట్లు ఆయన చెప్పారు. ఈ స్థలం కొనుగోలులో కీలకంగా వ్యవహరించిన ఈఓ జయకుమార్ ను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మరో ముప్పయ్ అంకనాల నివాస స్థలాన్ని ఆలయానికి ఇచ్చి సహకరించాలని స్థల యజమాన్యాన్ని ఆయన కోరారు.

గంగమ్మ తల్లి ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక టిటిడి నిధులు మూడు కోట్ల తొంభై లక్షల రూపాయలు ఆలయ అభివృద్ధికి వెచ్చించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శాప్ ఛైర్మన్ రవి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మబ్బుదేవ నారాయణ రెడ్డి, పులుగోరు మురళీ, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, చింతా భరణీ యాదవ్, దొడ్డారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, గంజి సుధాకర్ రెడ్డి, వెంకటేష్, పగడాల మురళీ, ఆముదాల వెంకటేష్, ఆళ్వార్ మురళీ, కోదండ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉదయ్ ముదిరాజ్, జానకి రామ్ రెడ్డి, బుజ్జిబాబు, రుద్ర కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మాను మాయం...ముప్పు ఖాయం..

**వందేళ్ళ చెట్టు ఒక్క నిమిషంలో కూల్చివేత**

**తరుగుతున్న వృక్ష సంపద.. పర్యావరణానికి తూట్లు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఎప్పుడో ఎవరు నాటారో తెలియదు. పెరిగి పెద్దదై నిడనీస్తోంది. ఆ నీడన మనుసులు, జంతువులు వేసవిలో సేదతీరుతున్నాయి. కొందరు స్వార్ధపరులు నిలువునా నరికి, తరలించి ధనార్జన చేసుకుంటున్నాను. ఫలితంగా పర్యావరణ దెబ్బ తినడంతో పాటు భూతాపం పెరిగి వర్షాలు కరువవుతున్నాయి. ఇలాగే జరిగితే మానవ. మనుగడకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. మన పూర్వీకులు నాటిన పచ్చని చెట్లను అధికారులు వెచ్చించలేక పోతున్నారు. రెవెన్యూ, అటవీ, పోలీస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పచ్చని చెట్లను కొంతమంది స్వార్ధపరులు కూల్చివేసి కలపగా మార్చి తరలిస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి టన్నుల కొద్దీ కలప అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలి పోతోంది. అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. కలప అక్రమ రవాణాపై అధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించకుండా చేతులెత్తేశారు. దీంతో అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అందినంత చెట్లను కూల్చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అడిగే వారే కరువవ్వడంతో ఇష్టారాజ్యంగా అక్రమార్కులు రోడ్డు పక్కన ఉన్న చేట్లను సైతం కూల్చి వేస్తున్నారు.



**కనుమరుగవుతున్న వృక్ష సంపద...** కలప వ్యాపారులు రైతుల పొలాల్లో ఉన్న చెట్లను కొనుగోలు చేసి రాత్రికి రాత్రే వాటిని కూల్చి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆదివారం అయితే అధికారులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో ధైర్యంగా రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ చేట్లు నరికేసి సొమ్ము చేసుకుంటున్నారు. చింత, వేప, కానుగ, టేకు చేట్లకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. గృహోపకరణాల కోసం వీటిని యథాస్వేచ్ఛగా నరికేస్తున్నారు. ఇటుకల తయారీ, హొటల్లో వంటకాల తయారీ కోసం తరలిస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో అక్రమార్కులు చేట్లను నరికి కలపను యధాశక్తిగా అక్రమ రవాణా చేస్తున్నారు. ప్రతిరోజు కలప అక్రమ రవాణా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న పట్టించుకోని అధికారులు కరువయ్యారు. అక్రమార్కులు లారీలలో ఈ కలపను చెక్ పోస్టులు లేని రహదారిలో తరలిస్తుండడంతో వ్యాపారం సవ్యంగా సాగుతుంది. పచ్చని చెట్లను పరిరక్షించి భూగర్భ జలాలు అందించేందుకు ప్రభుత్వం వాల్టా చట్టాన్ని అమలు చేస్తుంది. అక్రమంగా చెట్లను నరికిన అనుమతి లేకుండా బోర్డులు వేసిన చట్టం ప్రకారం నేరం. పోలీసులు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో వాల్టా చట్టం అటకెక్కింది. ఇకనైన ప్రభుత్వ అధికారులు స్పందించి అరుదైన వృక్ష సంపదను కాపాడాలని పలువురు కోరుతున్నారు.



**ఎర్రచందనం కాపాడాలి....** అరుదైన వృక్ష సంపద శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం చెట్లను నరకకుండా పోలీసు అటవీ టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలా సంరక్షిస్తున్నారో, అలాగే వృక్ష సంపదను కూడా సంరక్షించాలి. అక్రమ రవాణా కాకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. పర్యావరణ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉండడంతో అటవీ వృక్షసంపదను కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎర్రచందనం చెట్లను ఏ విధంగా కాపాడుతున్నారో ఆ విధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వృక్ష సంపదను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

### అడ్డు అదుపు లేదు

చంద్రగిరి నుంచి ప్రతిరోజు ట్రాక్టర్లలో కలప అక్రమ రవాణా సాగుతుంది. అధికారులు గత ఆరు నెలలుగా ఎన్నికల హడావుడి పడిపోవడంతో ఈ అక్రమ రవాణా ఊపందుకుంది. అక్రమార్కులు అడ్డు అదుపు లేకుండా చెట్లను నరికివేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

**– వనమ్మ, గ్రామస్థురాలు**

### వృక్షాలను కాపాడాలి

అడవిలో ఎర్రచందనం చెట్లను ఏ విధంగా కాపాడుతున్నారో చెట్లను నరికి వారి నుంచి కాపాడాలి. లేకపోతే మానవ మనుగడ లేకుండా పోతుంది. ఇప్పటికే వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటాయి. అధికారులు ఇంకా నిర్లక్ష్యం వహిస్తే ముప్పు తప్పదు.

**– చెంగల్రాయులు, చంద్రగిరి**



# వైభవంగా ముగిసిన పవిత్రోత్సవాలు

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వైభవంగా నిర్వహించిన పవిత్రోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. యాగశాలలో పూర్ణాహుతి పూజల అనంతరం కలిశాలతో ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించారు. జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారితో పాటుగా యాగశాలలోని కలశాలు ఆలయ సన్నిధానానికి చేరుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి దంపతులు, డిప్యూటీ ఈఓ ఎన్.ఆర్ కృష్ణారెడ్డి దంపతులు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, వేద పండితులు, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో గురుదేవోభవ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టీచర్స్ డే సందర్భంగా ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ లో ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యుల కోసం "గురుదేవోభవ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక ప్రివిలేజ్ కార్డ్‌ను ప్రారంభించడం గర్వకారణంగా పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ కె.వి.ఎన్.కుమార్ ప్రత్యేక అతిథిగా డా.ఎన్.విశ్వనాథ రెడ్డి రాయలసీమజోన్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్, అలాగే రవీంద్ర రెడ్డి హాజరయ్యారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ నాయకులు అతిథులు తమ సందేశాలను అందించారు. డా.శ్రీధర్ ముని (సిఓఓ) మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు, వారి ఆరోగ్యాన్ని కాపాడటం మా బాధ్యత అని తెలిపారు. అదనంగా, ఉపాధ్యాయుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు ఉపాధ్యాయుల కుటుంబ ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని, అందుకోసమే ఈ ప్రివిలేజ్ కార్డ్ ప్రవేశపెట్టామని అన్నారు. డా. హరికుమార్ రెడ్డి (సిఇఓ) ఉపాధ్యాయుల కృషి, నిబద్ధతను గుర్తించడానికి హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. డా. సునంద (మేనేజింగ్ డైరెక్టర్) విద్యతో సమాజం మారుతుంది, అలాంటి గురువులను గౌరవించడం గొప్ప పున్యమన్నారు. భాస్కర్ రెడ్డి (హెడ్ స్ట్రాటజీ) ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక వైద్య పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథి కె.వి.ఎన్.కుమార్ (డీఈఓ, తిరుపతి) విద్యా వ్యవస్థ బలపడాలంటే ఉపాధ్యాయుల శ్రేయస్సు అవసరమని పేర్కొన్నారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ఉపాధ్యాయులకు చేస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రత్యేక అతిథి డా.ఎన్.విశ్వనాథరెడ్డి ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇలాంటి సదుపాయాలు అందించడం విశేషమని అభినందించారు. రవీంద్ర రెడ్డి (రవీంద్ర భారతీ స్కూల్స్) ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఉపాధ్యాయులలో కొత్త ఉత్సాహం నింపుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ వారు 150 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఇది ఆసుపత్రికి గర్వకారణమైన క్షణమని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డా.ప్రథిమతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఉపాధ్యాయుల కృషిని గౌరవించడం, వారి ఆరోగ్యాన్ని కాపాడటం ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ వారి ముఖ్య లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.





# గొప్ప పాలనాధ్యక్షులు సీఎం చంద్రబాబు

**సుపరిపాలనకు ప్రజా సేవకు మారుపేరు**

**సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసి,తెలుగు జాతికే గర్వకారణంగా నిలిచిన తెలుగు బిడ్డ**

**బంగారు ఏపీగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు ధ్యేయం**

**గొప్ప సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నతు వ్యక్తి**

**సంక్షోభంలో అవకాశాలను వెతికే పాలనాధక్షులు**

**పేదలు లేని సమాజ స్థాపనే ఆయన సంకల్పం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు సేవలను కొనియాడిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్పపరిపాలనా అధ్యక్షులని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో కొనియాడారు. సుపరిపాలనకు, ప్రజాసేవకు మారుపేరు చంద్రబాబు అని ప్రశంసించారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు,..తెలుగు జాతికే గర్వకారణంగా నిలిచిన తెలుగు బిడ్డ అని.., అలాంటి గొప్ప వ్యక్తి నేతృత్వంలో పనిచేయడం తనకు ఆనందంగా ఉందన్నారు.తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, 30 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఓ మైలురాయిగా నిలిచిన ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు.. రాజకీయ ప్రస్థానాన్ని.. ఆయన స్ఫూర్తిని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆదివారం ఓ ప్రకటనలో కొనియాడారు. వయసు మీద పడుతున్నా.. అలుపెరగని పోరాట యోధుడిలా



ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖా భివృద్ధి కోసం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టాలనే దృఢ నిశ్చయంతో సంస్కరణలకు శ్రీకారం చుట్టి.., సంక్షోభంలోనూ అవకాశాలను వెతికి.., పేదలలేని సమాజ స్థాపన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్య శ్రామికుడిలా పనిచేయడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమవుతూ వారి కష్టాలను ఓరిమితో వింటూ.., ప్రతి సమస్యకూ.. పరిష్కార మార్గాన్ని చూపుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా నిలుస్తున్నారని చిత్తూరు ఎంపీ తెలియజేసారు. తాము కూడా చంద్రబాబునాయుడు అడుగుజాడల్లో నడుస్తూ.., అటు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి.., ఇటు చిత్తూరు పార్లమెంటు పురోభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని ఆయన అన్నారు. తెలుగు జాతి కీర్తిని ఇనుమడింపజేసేలా చంద్రబాబు జీవిత ప్రస్థానం ఉండడం తెలుగుజాతి అంతటికీ గర్వకారణం అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## అమ్మా.. పరీక్ష బాగా రాయి తల్లి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల ఉద్యోగాల కోసం తిరుపతి వేదికగా జరిగిన పరీక్ష కేంద్రాల వద్ద అరుదైన దృశ్యం వీక్షకులను ఆలోచింపజేసింది. ఎస్వీ జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల పరీక్ష కేంద్రం వద్ద నెలలో వయసు గల పసిబిడ్డను తమ తల్లిదండ్రులకు అప్పగించి ఓ మహిళ అభ్యర్థి పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించింది. దీంతో ఆ పసి కూన ఒక్కసారిగా ఏడుపు అందుకోవడంతో అభ్యర్థి తల్లి దండ్రులు సమీపంలోని ఓ చెట్టుకు పచి కూన తల్లి చీరను ఉయ్యాలుగా ఏర్పాటుచేసి లాలించారు. నిద్రపో తల్లీ... అమ్మ నీ భవిష్యత్తు కోసం పరీక్ష రాస్తోందంటూ లాలించడం అక్కడ అభ్యర్థులను వీక్షకులను కంటతడి పెట్టించింది.

## బాబు షూరిటీ గ్యారెంటీ మోసం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముసలిపేడు గ్రామపంచాయతీ బత్తినయ్య కాలనీలో



ఇంటింటికి బాబుషూరిటీ మోసం గ్యారంటీ రీకల్ చంద్రబాబు అనే ప్రోగ్రాంను ప్రతి ఇంటికిపోయి స్కాన్ చేసి వారికి ఏఏ పథకాలు రాలేదు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంత నష్టపోయారో వివరిస్తూ ప్రతి ఇంటికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఏర్పేడు మండల ఇంచార్జ్ గిన్నెరి.కిషోర్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు రమణయ్య యాదవ్, ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు జి.శ్రీనివాసులు, టి.జనార్ధన్ రెడ్డి కోఆప్షన్ నెంబర్ బత్తి శెట్టి సర్పంచ్ మోహన ప్రియ. సర్పంచ్ నిర్మలమండల ఉపాధ్యక్షులు మునికృష్ణారెడ్డి మండల నాయకులు ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి సింగల్ విండో ఎక్స్ చైర్మన్ నాగార్జున రెడ్డి సీనియర్ నాయకులు బత్తయ్య యాదవ్ వౌశేఖర్ రెడ్డి.ప్రభాకర్ రెడ్డి గురునాథం. ప్రభాకర్ రెడ్డి గురువారెడ్డి వెంకటేష్ యాదవ్ మహేష్ నాగూర్ రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షులు కేశవులు. జిపి యాదవ్ యువ నాయకులు వినోద్ రెడ్డి.కుమార్ కమలాకర్ సుబ్బమ్మ జయశ్రీ పాల్గొన్నారు.

## మనోహర్ చౌదరి దంపతులను అభినందించిన ఎమ్మెల్యే నాని



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సి. మల్లవరం ఇంచార్జ్ మనోహర్ చౌదరి దంపతులను పెళ్లిరోజు సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని ఫోన్ ద్వారా అభినందించారు. పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సి.మల్లవరం బ్రిడ్జి సమీపంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కేక్‌కటింగ్ కార్యక్రమంలో మనోహర్ చౌదరి పాల్గొన్నారు. కేక్ కటింగ్ చేశారు. పలువురు మిత్రులు ఆయన్ను దృశ్యాలతో సత్కరించారు. అభినందనలు తెలియజేశాను.

## పుంగనూరు డివిజన్‌కు 601మెట్రిక్ టన్నుల యూరియా

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** డివిజన్ పరిధిలో 601టన్నుల యూరియా రైతులందరికీ



ఆర్ఎస్‌కె ద్వారా సోమవారం నుండిపంపిణీ చేయబడుతుందని వ్యవసాయ శాఖ ఏ.డి.ఏ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, డివిజన్‌లో ఈ సీజన్‌లో ఆగస్టు 31 వరకు, బయోమెట్రిక్ పద్ధతిలో 1463 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశామని సెప్టెంబర్ 1 నుండి ఇప్పటివరకు, బయోమెట్రిక్ పద్ధతిలో ప్రైవేట్ డీలర్ల అవుట్‌లెట్లలో 85 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయబడిందన, యూరియా కావలసిన రైతులు ఆర్ఎస్‌కెలలో ఆధార్ కార్డు కాపీ, ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ ఫోన్ పట్టాదార్ పాస్‌బుక్ తీసుకొని రైతులు ఆర్ఎస్‌కెలకు వస్తే బయోమెట్రిక్ పద్ధతిలో యూరియా పంపిణీ చేస్తారని తెలిపారు.

## దామతోటి గున్నమ్మ కర్మ క్రియలలో వైసీపీ నేతలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం జగ్గరాజుపల్లి గ్రామంలో



జగ్గరాజుపల్లి వైసీపీ నేత మునితల్లి దామతోటి గున్నమ్మ కర్మక్రియలలో వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యున్ని పరామర్శించి సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్, కూలి రవి, మహేష్, రామలింగాపురం మురుగయ్య, కిరణ్, దేవాలు సంతాపం తెలియజేశారు.

## జామ్ జామ్ రెస్టారెంట్ ప్రారంభం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం పొయ్య గ్రామం వద్ద నేషనల్ హైవేలో చంద్ర రాజు జామ్ జామ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం స్వామి అమ్మ వాళ్లకు శేష వస్త్రంతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, శ్రీవారి సురేష్, కొల్లూరు హరినాథ్ నాయుడు, భాస్కర్ ముదిరాజ్, బియ్యపు సతీష్ రెడ్డి, బియ్యపు రమేష్ రెడ్డి, జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.

# 13 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పంపిణీ

### గాండ్ల తెలికుల ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** అఖిలగాండ్ల తెలికుల ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 13మందిని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి, సన్మానించారు. ఆదివారం తిరుపతిలోని ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ భవనంలో సంఘం అధ్యక్షులు కందాటి రామిశెట్టి ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సులర్ సరోజమ్మ విశిష్ట అతిథిగా, తిరుపతి డిఎస్పి వి.శ్రీనివాసులు రెడ్డి, రమేష్‌లు అతిధులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, సమాజ శ్రేయస్సు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని పవిత్రమైన బాధ్యతన్నారు. వేలాది మందిని ప్రభావితం చేయగల శక్తి కేవలం ఒక్క ఉపాధ్యాయుడికే మాత్రమే ఉంటుందన్నారు. తరగతి గదిలోనే ప్రతి విద్యార్థి మానసిక వికాసం వికసిస్తుందన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడానికే పరిమితం కాకుండా విద్యార్థులకు నడవడిక, దేశభక్తి, క్రమశిక్షణ, తల్లిదండ్రుల పట్ల గౌరవం పెంపొందించి సంపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్దాలన్నారు. బోధనలో విశేష సేవలందించిన 13 మందిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి డి.భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్, గిరి, శ్రీనివాస్, ఆర్కాట్ మురళి పాల్గొన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కాత్యాయనికి ఘన సన్మానం**

చిట్టమూరు మండలం గుణపాడు పాఠశాలలో పనిచేస్తున్న తత్తూరు కాత్యాయని తెలికుల ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. తిరుపతి ఏపీఎస్ఈబి కార్యాలయ భవనంలో ఆదివారం కాత్యాయనికి ఘన సన్మానాన్ని నిర్వహించారు. బోధనలో విశేష సేవలు అందిస్తూ, విద్యార్థులను అందుబాటులో పనిచేస్తున్న కాత్యాయని సేవలను కొనియాడారు. ఆమెను శాలువాలు, పూలమాలతో సత్కరించారు.

## ఎట్టకేలకు పీజీ నోటిఫికేషన్ విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పీజీ సెట్-2025 అడ్మిషన్ల ప్రక్రియపై ఉన్నత విద్యామండలి వ్యవహారశైలిపై ఎస్వీయూ అసహనం వ్యక్తం చేసి నిరాకరించింది. దీంతో ఆ బాధ్యతలను నాగార్జున వర్సిటీకి అప్పగించారు. ఆ యూనివర్సిటీ సైతం తాము చేపట్టలేమని తెగెసి చెప్పినా కాళ్లవేళ్లాపడటంతో ఎట్టకేలకు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆదివారం నాగార్జునవర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రవికుమార్ కౌన్సిలింగ్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. దీంతో ఆదివారం కౌన్సిలింగ్ ప్రక్రియకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేశారు.

**ఉమ్మడి పద్ధతిలోనే కౌన్సిలింగ్...** పీజీ కౌన్సిలింగ్ ప్రక్రియను ఉమ్మడిగా కాకుండా ఆయా వర్సిటీలకు అప్పగించాలని వీసీలు ఉన్నత విద్యామండలిని కోరారు. ఉన్నత విద్యామండలి అధికారులు స్పందించకుండా కసరత్తు చేస్తున్నామని ఆలస్యం చేశారు. విద్యావేత్తలు, మేధావులు ఉన్నత విద్యామండలి అధికారులపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం అన్నివర్సిటీలకు ఉమ్మడి పద్ధతిలోనే ప్రవేశాలు చేపట్టాలని ఆదేశించింది. దీంతో ఉన్నత విద్యామండలి అధికారలు నిద్రావ్యస్థ నుంచి మేల్కొని ఎట్టకేలకు పీజీ ప్రవేశాల ప్రక్రియకు సన్నద్ధమయ్యారు. సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసి పదిరోజులల్లో అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం ఉన్నత విద్యామండలిని ఆదేశించింది.

**కౌన్సిలింగ్ ప్రధాన తేదీల వివరాలు...** రిజిస్ట్రేషన్ ప్రక్రియ - 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, సర్టిఫికేట్ల వెరిఫికేషన్- 9వ తేదీ నుంచి 16వ తేదీ వరకు, వెబ్ ఆప్షన్లకు అనుమతి - 12వ తేదీ నుంచి 17 వరకు, వెబ్ ఆప్షన్ల మార్పు 18వ తేదీ సీట్ల కేటాయింపు - 20వ తేదీ, సీట్లు పొందిన విద్యార్థులు రిపోర్టింగ్ చేయాల్సిన తేదీలు - 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు.

## పోలీస్ యాక్టును దుర్వినియోగం చేస్తున్న పాలకులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిభద్రతల పరిరక్షణకు ముందు జాగ్రత్తగా ప్రయోగించాల్సిన 30 పోలీస్ యాక్టును రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందనీ జిల్లా ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం విపక్షాన్ని అనచివేసే కుట్రలో భాగంగా పోలీసుల ద్వారా ఈ చట్టాన్ని ఏడాది పొడవునా అమలు చేస్తూ వివక్ష చూపుతున్నారని విమర్శించారు. కుప్పం పోలీసుడివిజన్ అధికారి ప్రతినెలా యాక్టును పొడిగిస్తూ విపక్ష కార్యక్రమాలు జరగకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి కార్యక్రమాలకు పోలీసులు అనుమతులు ఇవ్వకుండా, ఇచ్చినా సవాలక్ష నిబంధనలు, పరిమితులు విధిస్తున్నారన్నారు. పార్టీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే కార్యక్రమాలకు కూడా అనుమతుల నిరాకరణ ద్వారా మోకాలు అడ్డుపెట్టే ప్రయత్నం చేస్తున్న కుప్పం నియోజకవర్గ పోలీసులు అధికార పార్టీ విషయంలో మాత్రం చట్టాన్ని మినహాయిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ బద్ధంగా, నిష్పాక్షికంగా పని చేస్తూ ప్రజలకు జవాబుదారీలుగా ఉండాల్సిన అధికారులు ఒక పక్షానికి అండగా నిలవటం ప్రజాస్వా మ్య స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలో విపక్ష కార్యక్రమాలకు భద్రత ఇవ్వలేనంత బలహీనంగా పోలీసు వ్యవస్థ ఉందో, లేక విపక్షం బలపడుతుందని అధికార పక్షం ఆందోళన చెందుతూ పోలీసులను పురమాయిస్తోందో అర్థం కావటం లేదన్నారు. త్వరలోనే దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నామన్నారు.

## జగన్ జీవితమంతా అబద్దపు మాటలే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి వేల కోట్ల రూపాయలు సంపాదన కోసం ప్రజల చేత విషపూరితమైన చీప్‌లిక్కర్ తాగించిన జగన్‌రెడ్డి జీవితమంతా అబద్దాలేనని తెలుగు దేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు ఆరోపించారు. తన ప్రభుత్వంలో రూ.8500 కోట్లతో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తానని ప్రగల్భాలు పలికి,వాటిని తేలేక పోయింది కాక, ఇప్పుడు చంద్రబాబు మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేస్తున్నారని గగ్గోలు పెడుతున్న జగన్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఒకసారి ప్రభుత్వం ఖరారు చేసిన ఎలిజిబిలిటీ క్రైటీరియాను జగన్ చదివి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో జీఓ నెంబర్ 133, 107, 108 తెచ్చి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల పేరుతో, పేద విద్యార్ధుల సీట్లు అమ్ముకుంది వాస్తవం కాదా ? ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో మ్యానేజ్మెంట్ కోటా తెచ్చి, సీట్లు అమ్ముకోలేదా ? ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో “సెల్ఫ్ సస్టైనబుల్ ఫైనాన్సియల్” మోడల్ తెచ్చింది వాస్తవం కాదా ? ఇలా ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో లక్షల లక్షల ఫీజులు నిర్ధారించి, మ్యానేజ్మెంట్ కోటా పేరుతో దోచుకుంది జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. గత వైసిపి పాలనలో ఎన్డీఏ ప్రభుత్వం ఏపీకి 17కాలేజీలు మంజూరు చేసింది. వీటి నిర్మాణం పూర్తి కావాలంటే రూ.8,480 కోట్లు అవసరం. అందుకుగాను వీటి నిర్మాణానికి కేంద్రం రూ.975 కోట్లు, వైసీపీ సర్కారు కేవలం రూ.476 కోట్లు కలిపి మొత్తం ఖర్చు చేసి, ఒక్క కాలేజీ పూర్తి చేయని హీనచరిత్ర జగన్ రెడ్డిది అని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల్లో చంద్రబాబు నాయుడు హయాంలో 5015, రాజశేఖర్ రెడ్డి హయాంలో 1245, జగన్ రెడ్డి హయాంలో కేవలం 950 సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, మునిరాజా యాదవ్, వజ్రం కిషోర్, గాజుల భగత్, మణి, సంజాకుల మురళీకృష్ణ, కృష్ణమూర్తి, మురళీనాయుడు, సులేమాన్, శివ, చంద్ర మౌళి, సిరాజ్, ప్రభాకర్‌పాల్గొన్నారు.

## కరాటే వారియర్స్ బెల్ట్‌లు పంపిణీ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** నేషనల్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రేణిగుంట వారి ఆధ్వ ర్యంలో అన్నుకుమార్ కరాటే వారియర్స్ విద్యార్థులకు బెల్ట్‌గ్రేడింగ్ టెస్ట్ కార్యక్ర మంలో పాల్గొన్న రేణిగుంట సర్పంచ్ నాగేష్, ఆశ సేవాసమితి అధినేత, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డి.జూలియన్ రాజు ఆదివారం జరిగిన కార్యక్రమంలో 20 మంది విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్




టెస్టులో అర్హత సాధించిన విద్యార్థులకు విద్యవికాసవేదిక కన్వీనర్ వేంకటరమణ, ఫిజియో థెరపీ డాక్టర్ గౌరేంద్రబాబు చేతులమీదుగా సర్టిఫికెట్స్, బెల్ట్స్ అందించారు. జూలియన్ రాజు మాట్లాడుతూ పిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ వల్ల ఎన్నో రకాల ఉపయోగాలు ఉన్నాయి అని తెలి పారు. వెంకటా రమణ గారు మాట్లాడుతూ పిల్లలకు పాఠాలతో కరాటే కూడా జీవితంలో ఎంత ఉపయోగమన్నారు. కరాటే వారియర్స్ స్థాపకులు అన్నుకరసి, కుమార్ షణ్ముగం పిల్లల్ని అభినందించారు.

## శ్రీశక్తి పీఠంలో కాళీ, కాళభైరవ కల్యాణం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలచెరువులో వెలసిన శ్రీశక్తిపీఠంలో



ఆదివారం కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీశక్తి పీఠాదీశ్వరి రమ్యా నందభారతీ మహా స్వామినీ వారి ఆధ్వర్యంలో భాద్రపద పూర్ణిమ సందర్భంగా శ్రీకాళీ కాళభైరవ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మాతాజీ వారు భక్తులకు మంత్రోపదేశం చేశారు. సుమారు 5,000 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది.

## బలిజ సేవ ఫౌండేషన్ ద్వారా రూ.10వేలు ఆర్థికసాయం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** బలిజసేవ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎంతోమందికి సేవ చేసేందుకు ముందడుగు వేసింది. ఆదివారం తిరుపతి జిల్లా నాయుడు పేట బలిజ సంఘం ప్రెసిడెంట్ పగడాల శివ ప్రదీప్ ఆధ్వర్యంలో బలిజ సంఘం సహాయ కార్యదర్శి హంస పృథ్వి చంద్ సహకారంతో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ అభ్యర్థన మేరకు నాయుడుపేట మండలానికి చెందిన పెరిచర్ల కిషోర్ బాబు ఆరోగ్యం సరిగా



లేనందువలన డయాలసిస్ నిమిత్తం హాస్పిటల్ ఖర్చులకు 10వేలు రూపాయలను ఆర్థిక సహాయం చెయడం జరిగింది. ఈసహాయం బలిజ సేవ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో మాత్రమే చేస్తున్నారని బయట నుంచి ఒక్కరూపాయి కూడా విరాళాల రూపంలో స్వీకరించడం లేదని బలిజ సేవ ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు.

## ఏపీపీఎస్సీ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఆర్ఓ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్



అసిస్టెంట్ బీటీఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించి తిరుపతిలోని పలు పరీక్షా కేంద్రాల లో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలను ఆదివారం డిఆర్ఓ నరసింహులు పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష కేంద్రాలను పరిశీలించి ఎటువంటి సమస్యలు లేకుండా మాస్ కాపీ యింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఈ పరీక్షలు ఆఫ్‌లైన్ విధానంలో ఉదయం 10 నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3.00 నుండి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లలో జరిగాయన్నారు. ఉదయం సెషన్‌లోజరిగే పరీక్షలకు 10493 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 8670అభ్యర్థులు హాజరయ్యారని, 1823 మంది పరీక్షలకు హాజరు కాలేదన్నారు. సాయంత్రం సెషన్‌లో ఏర్పాటు చేసిన 3 పరీక్షా కేంద్రాలలో 1690 మంది హాజరు కావలసి ఉండగా, 1335 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 358 మంది హాజరు కాలేదన్నారు. ఈ పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా జరిగాయన్నారు .పలు పరీక్షా కేంద్రాలలో కేంద్రాలలో డిఆర్ఓ నరసింహులు పరిశీలించారు.

## క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి- ప్రభుత్వ విప్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బందార్లపల్లి గ్రామంలోని రైతులపై దాడులకు దిగి గాయపరిచిన క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ ఆదేశించారు. ఆదివారం ఎమ్మెల్యే మీడియా తో మాట్లాడారు. వెదురుకుప్పం మండలం కోమరకుంట పంచా యతీ బందార్లపల్లి దగ్గర ఉన్న క్వారీ యాజమాన్యానికి, బంధార్ల పల్లి గ్రామస్తులకు ఆదివారం ఉదయం జరిగిన ఘర్షణ తనను కలచివేసిందన్నారు. క్వారీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని,



గ్రామస్తులకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. గ్రామంలోని కొందరిపై క్వారీ సిబ్బంది దాడి చేసి గాయాలు పాలు చేయడం దురదృష్టకరమన్నారు. నిందితులను పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించినట్లు చెప్పారు. గ్రామస్తులకు తాను అండగా నిలబడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. క్వారీని వెంటనే సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు

## శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అధికారులతో సమీక్ష

### జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సంద ర్భంగా అధికారులతో సమీక్ష సమావేశం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. గత సంవత్సరంలో ఎలాంటి చిన్నసంఘటన కూడా బ్రహ్మోత్సవాలలో జరగలేదు. ఈ సంవత్సరం కూడా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయ సహకారంతో ఉద్యోగం చేసి భక్తులకుమెరుగైన సేవలు అందించాలని ఎస్పీ తెలియ జేశారు. ఏదైనా సమస్య వస్తే... అధికారులు అందరు సమన్వయంతో కలిసి నిర్ణయం తీసుకుంటే ఎలాంటి సమస్యకైన పరిష్కారం దొరుకు తుందన్నారు. బాలాజీ నగర్‌తో పాటు పాప వినాశనం ఏరియా లలో నాకాబందీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు, జీప్ డ్రైవర్లకు భక్తులతో ఏ విధంగా మెలగాలననే దాని పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని తిరుమల డిఎస్పీకి తెలియజేశారు. తిరుమలలో పబ్లిక్ అవేర్నెస్ మీటింగ్ నిర్వహించాలని ప్రజలను ఎడ్యుకేట్ చేసేవిధంగా అవేర్నెస్ ప్రోగ్రాం చేయలన్నారు. 400 మంది సిబ్బందితో క్రౌడ్ కంట్రోల్ ఏవిధంగా చేయాలి దానిపైన అవగాహన కార్యక్రమం చేపట్టమని అడిషనల్ ఎస్పీ ఆర్మీడ్ రిజర్వుకి సూచించారు. ముందు గానే ఫైర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్‌తో డిప్లయ్మెంట్ ఏవిధంగా చేయాలని తెలియజేయమని చెప్పారు. ముఖ్యంగా మెడికల్‌ఎమర్జెన్సీ ఏర్పడినప్పుడు తిరుమలలో ఏ రూట్‌లో వెళ్లాలని క్లియర్‌గా రూట్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలిపిరి, శ్రీవారిమెట్లు మార్గాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా బందోబస్త్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేపాక్షి, అఖిలాం డం, నాలుగు మాడ వీధుల్లో, బందోబస్తును ఏర్పాటు చేసుకొవాలని చెప్పారు.రెండు ఘాట్ రోడ్లు కూడా తనిఖీ చేయాలన్నారు. నేరాలు నిరోధరణ కొరకు పాప్‌లైన్, డివైస్‌లైవ్, స్కానర్స్‌ను ఫింగర్‌ప్రింట్స్‌ను ఉపయోగించాలని ఆదేశించారు. తిరుమలలో 10చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

**రోప్ పార్టీలు కూడా సిద్ధంగా ఉంచండి....** తిరుమలలో చిన్నపిల్లలు తప్పిపోకుండా ఉండడానికి పిల్లలకు ట్యాగ్లు తప్పకుండ ఏర్పాటు చేయాలి. టీటీడీ విజిలెన్స్ పోలీసువారితో కలిసి సమన్వయంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రవిమనోహరచారి అదనపు ఎస్పీ శాంతిభద్రతలు, శ్రీనివాసరావు, అదనపు ఎస్పీఏఆర్, వెంకట నారాయణ డీఎస్పీ స్పెషల్‌బ్రాంచ్, డీఎస్పీలు భక్తవత్సలం, శ్యాం సుందర్ క్రైమ్, విజయశేఖర్, రామకృష్ణచారి సిఐలు సాధిక్ ఆలీ, ఇంటలిజెన్స్ అధికారులు, టిటిడి విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## గురువులు దేశ నిర్మాణ శిల్పులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** మన సాంప్రదాయంలో మాతృదేవోభవ పిత్ర



దేవోభవ ఆచార్యదేవోభవ అని చెప్పడం కాదని తల్లి మనకు జన్మ నిస్తుందని తండ్రి జీవనానికి పునాది వేస్తారని గురువు జ్ఞానాన్ని బోధి స్తా టడని అందుకే గురువులు నిజమైన దేశ నిర్మాణ శిల్పులని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ చెప్పారు. ఆదివారం శిల్పారామంలో గురుపూజోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులుతో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తల్లిదండ్రుల తర్వాత గురువులకే ప్రథమ స్థానమని, పిల్లలను జ్ఞానవంతులుగావిద్యావంతులుగా తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులైన అని వక్కలు పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ గురువుల గొప్పతనం మన సంస్కృతికి అర్థం పట్టిందని, రాజకీయ రంగంలోకి రావడానికి చిరంజీవి ప్రేరణ ఇచ్చారని ఇప్పుడు ఇలా గొప్ప స్థాయికి రావడానికి పవన్ కళ్యాణ్ ఆశీర్వాదం లాంటి మార్గదర్శకత్వం అందిం చారని గుర్తు చేశారు. గురువులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, యాదవ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నరసింహ యాదవ్ టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## అన్నదాత పోరును విజయవంతం చేయండి: కార్తీక్ రెడ్డి

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** వ్యవసాయం పట్ల కూటమి ప్రభుత్వం చూపుతున్న వివక్షకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమంలో బాలాయపల్లి మండలం లోని రైతు సోదరులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా బాలాయపల్లి మండలం వైస్సార్సీపీ అధ్యక్షులు వెందోటి. కార్తీక్ రెడ్డి తెలిపారు.

## రైతుల సమస్యలపై సోషల్ మీడియా వేదికగా పోరాటం ఉధృతం చేయాలి

### ఉమ్మడి చిత్తూరు జిల్లా వై.యస్.ఆర్‌సీపీ సోషియల్ మీడియా అధ్యక్షులు వేలూరు రాజేష్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రైతులు ప్రస్తుతం ఎదుర్కొం టున్న యూరియా కొరత సమస్య చాలా ఆందోళనకరంగా ఉంది. విత్తన కాలంలో యూరియా అందుబాటులో లేకపోవడం, కూలీలకు పనులు లేక ఆగిపోవడం, పంటలు ఆలస్యమవడం లాంటి పరిస్థితుల వలన ప్రత్యక్షంగా రైతు కుటుంబాలపై భారాన్ని మోపుతున్నాయి. ఈ సమస్య కేవలం ఒక సరఫరాలోపం కాదు, ఇది వ్యవసాయ విధానా లపై ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందస్తు ప్రణాళికల లోటు, మరియు అధికార వ్యవస్థలో సమన్వయం లేమిని బట్టబయలు చేస్తోంది. ప్రతి సంవత్సరం విత్తన కాలంలో ఎరువుల అవసరం ఉంటుందని తెలిసి కూడా, ఈసారి రైతులకు అవసరమైన యూరియా సరఫరాను ముందుగా సురక్షిత పరచడంలో ప్రభుత్వం విఫలమైంది.యూరియా, డిఎపీ, పొటాష్ వంటి అవసరమైన ఎరువుల కోసం ముందస్తు అంచ నాలు వేసి నిల్వలు సృష్టించే విధానాన్ని ప్రభుత్వం అలవాటు చేసు కోవాలి. అంతే కాకుండా రైతులకు సరఫరా వ్యవస్థ పారదర్శకంగా ఉండేలా టోకెన్ సిస్టం, డిజిటల్ ట్రాకింగ్ పద్ధతులు సక్రమంగా అమలు చేయాలి. అన్నదాతలు హక్కు లు పరిరక్షణ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన అన్నదాత పోరు కార్యక్రమాన్ని సెప్టెంబర్ 9వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఆర్డీఓ కార్యాలయాల వద్ద శాంతియుతంగా నిరసన తెలిపి కార్యక్రమాన్ని విజయ వంతం చేద్దాం. ఈ పోరాటం కేవలం రాజకీయ పార్టీదే కాదు, ప్రతి రైతు



కుటుంబం, ప్రతిపౌరుడి ఆందోళనగా భావిస్తున్నాం. ప్రస్తుత కాలం లో సామాజిక మాధ్యమాలు పలు సమస్యలను ప్రజల దృష్టికి తీసుకు వెళ్లే శక్తివంతమైన వేదికలుగా మారాయి. అందువల్ల మనయువత, సోషల్ మీడియా కార్యకర్తలకు ప్రత్యేకంగా పిలుపునిస్తూ, యూరియా సంక్షోభంపై నిజమైన సమాచారం, రైతుల వాస్తవ పరిస్థితులను దేశం మొత్తం చూడగలిగేలా సామాజిక మాధ్యమాలు ద్వారా ప్రచారాన్ని బలపరచాల్సిందిగా మనవి చేస్తున్నాం. రైతుల గౌరవం కాపాడుతూ, యూరియా సరఫరా సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపించే వరకు ప్రతిపక్షంగా రైతులు తరపున పోరాడుతూనే ఉంటానన్నారు.

# రావణబ్రహ్మ వాహనంపై ఊరేగిన కాణిపాక గణనాథుడు



**ఐరాల, (మేజర్‌న్యూస్)** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో గత నెల 27వ తేది బుధవారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి వివిధ రకాల విద్యుత్ దీపాలతో వివిధ రకాల పరిమళ పుష్పాలతో అలంకరించిన రావణ బ్రహ్మ వాహనం పై శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఉత్సవ మూర్తులను ఊరేగించారు. శుక్రవారం తో నవదిన బ్రహ్మోత్సవాలు ముగిసి పోగా శని వారం నుంచి ప్రత్యేక ఉత్సవాలు ఆరంభమయ్యాయి. ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం ఆలయ వరుస ఉభయదార్లు అయిన పుణ్యసముద్రం, లక్షమంభాపురం, సంతపల్లి, ద్వారకపురం, కురప్పల్లి, సిద్దంపల్లి ముద్దరామపురం, చెందిన గ్రామస్తులందరూ ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు వివిధ రకాల పరిమళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు పంచామృతం అందజేశారు. అనంతరం రాత్రి వివిధారకాల పరిమిళ పుష్పాలతో, రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించిన రావణ బ్రహ్మ వాహనం పై సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం గ్రామ పురవీధులు గుండా మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగించారు. ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఓ లు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవ రెడ్డి,ప్రసాద్,ధనపాల్, సూపర్ డెంట్లు, కోదండపాణి, వాసు, ప్రధాన అర్చకులు యన్. సోమశేఖర్, సహాయ అర్చకులు గణేష్ గురుకుల్,రాఘవేంద్ర ,ధర్మే శ్వర్ గురుకుల్, ఉన్నికృష్ణ,రవి, లతోపాటు వేదపండితులు ఉభయదార్లు వివిధ సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పలువురు భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** క్రెడాయ్ సంస్థ ఆధ్వర్యంలో డీబీఆర్ రోడ్డులోని శ్రీకన్వెన్షన్ హాల్లో ఈనెల 5.6,7 మూడు రోజుల పాటు ప్రదర్శించిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్ పో ప్రదర్శన ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. నిర్మాణ రంగంలో ఆధునిక టెక్నాలజీతో కూడిన ఉత్పత్తులు, వివిధ గృహ సుందరీకరణ వస్తువులు, ప్లాట్లు, అపార్ట్మెంట్, రుణ సదుపాయాలు, ఆధునాతన కార్లు వంటి వాటిని ఒకే వేదికపైకి తెచ్చి సుమారు 60 స్టాల్స్ ప్రజల కలలు సాకారం చేసే దిశగా కృషి చేసిన క్రెడాయ్ ప్రతినిధులను వారు అభినందించారు. అనంతరం క్రెడాయ్ చైర్మన్ గోపినాథ్ అధ్యక్షుడు రాంప్రసాద్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు తాము ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆదరించిన విజయవంతం చేసిన ప్రజలకు, ఇందుకు సహ కరించిన వివిధ కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతులు తెలియ జేశారు. ఇదే స్ఫూర్తితో భవిషత్తులో మరిన్ని ప్రదర్శనల ద్వారా ప్రజల ఆశయాల సాధనకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ కార్యదర్శి నరసింహులు, ఉపాధ్యక్షుడు రాజేష్ బాబు, కోశాధికారి హరికృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీధర్రెడ్డి పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక


మొదటిపేజీ తరువాయి

వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వాటి యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# గ్రహణం సందర్భంగా శ్రీవారి ఆలయం మూసివేత

### - సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం 3 గంటల తర్వాత భక్తులకు దర్శనం





**తిరుమల, మేజర్ న్యూస్:** చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ద్వారాలను టీటీడీ మూసి వేసింది.సాంప్రదాయ బద్ధంగా మూసివేసినట్లు టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. రాత్రి 9.50 గంటల నుండి సోమవారం తెల్లవారుజామున 1.31 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు మీడియాతో మాట్లాడుతూ, చంద్రగ్రహణం కారణంగా ఆలయ ద్వారాలు సంప్రదాయబద్ధంగా మూసివేసి, సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా శుద్ధి తదితర కార్యక్రమాలు పూర్తి చేసిన ఉదయం 3 గంటలకు మళ్లీ శ్రీవారి ఆలయ ద్వారాలు తెరిచి భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు. అదనపు ఈఓ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్లో వేచి ఉన్న భక్తులందరికీ నిర్దేశిత సమయానికి అనుగుణంగా ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా దర్శనం ఏర్పాట్లు కల్పించడం జరిగింది అని తెలిపారు. గ్రహణం కారణంగా అన్నప్రసాదం కాంప్లెక్స్, వకుళమాత, పిఏసి-2, వైకుంఠం వంటశాలలు మూసి వేసినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్నప్రసాద విభాగం భక్తుల కొరకు 50 వేల పులిహోర ప్యాకెట్లు సిద్ధం చేసిందన్నారు. అన్నప్రసాదం సోమవారం ఉదయం 8 గంటల నుండి పునఃప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, డిప్యూటీ ఈవో లోకనాథం, అన్నప్రసాదండిప్యూటీ ఈఓ రాజేంద్ర, విజిఓ సురేంద్ర, ఇతరులు పాల్గొన్నారు.

# ఎరువుల పంపిణీలో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రైతులకు ఇబ్బంది లేకుండా సోమవారం నుంచి ఆర్ఎస్కేలలో ఎరువుల పంపిణీ చేయాలని వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణను కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఇందుకోసం రెవెన్యూ, పోలీసు శాఖలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదివారం ఓ ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ఆర్ఎస్కేల వద్ద ఏర్పాట్లు, టోకెన్లు తదితరాలను ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా నుండి ఎరువులు ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటుచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# వైభవంగా ఫలాభిషేకం





**చిట్టమూరు మేజర్‌న్యూస్** చిట్టమూరు మండలం మల్లాంలోని వళ్ళీ,దేవసేనా సమేత స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఫలాభిషేకాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శతుస్తంభ కళ్యాణ మండపంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అలంకరణలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. పలు రకాల ఫలాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు అభిషేకించి,పంచిపెట్టారు.పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు పాపారెడ్డి వెంకట సుబ్బారెడ్డి, చిల్లకూరు సాయి రెడ్డి,చెన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి, స్థానికులు, తదితరులు ఫలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు.




# రౌడీషీటర్‌లు సత్ప్రవర్తనతో నడుచుకోవాలి

## 100 మంది బైండోవర్..డిఎస్పీ



**గూడూరు, మేజర్ న్యూస్** రౌడీషీటర్లు ముద్ర పడిన వాళ్లు సత్ప్రవర్తనతో మెలిగితే మంచి భవిష్యత్ ఉంటుందని డిఎస్పీ గీతాకుమారి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గూడూరు మొదటి పట్టణ పోలీస్టేషన్ లో రౌడీ షీటర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలిసీ తెలియని పరిస్థితి లో ఊబిలో చిక్కుకొన్నారని అక్కడి నుంచి బయటకు వచ్చేందుకు కృషి చేయాలి తప్ప కూరుకుపోవద్దని సూచించారు. మంచి ప్రవర్తన తో మెలగాలని సమాజం కూడా అండగా ఉంటుందని పేర్కొన్నారు. గూడూరులో త్వరలో జరిగే దసరా ఉత్సవాలలో జాగ్రత్త గా ఉండాలని డీఎస్పీ గీతాకుమారి సూచించారు. రౌడీ షీటర్లు వందమందిని బౌవండర్ చేసిన సందర్భంగా ఆమె ఆదివారం గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణం లో రౌడీలకు హెచ్చరికలు చేశారు. గణేష్ నిమజ్జనం ఎంత ప్రశాంతంగా జరుపుకున్నామో అలాగే వెంకటగిరి జాతర, మరియు దసరా, కలిశాలు, జెండాపండుగను అదేవిధంగా నిర్వహించాలన్నారు. ఈ నేపథ్యంలో రౌడీలు ను బైండోవర్ చేసి తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి తగు జాగ్రత్త లు తీసుకోవడం జరిగింది అన్నారు. జండా పండుగకు డి జె ల అనుమతులు లేవని నిర్వాహకులు ఇది గమనిచాలని, అలానే ఎవరు కూడ రెకమెండేషన్లు దయచేసి చేయవద్దని డి యస్ పి కోరారు. ఈ ఉత్సవాలలో రౌడీలు జాగ్రత్త గా మసులుకోకపోతే, ఎలాంటి అయినా అవాంచనీయ సంఘటన కు పాల్పడినా చర్యలు కఠినంగా ఉంటాయని గీతాకుమారి ఘాటుగా హెచ్చరిక లు చేశారు. అలాగే దసరా ఉత్సవాల లో ఎక్కువ శబ్దాలు తో కూడిన వాయిద్యాలను ఉపయోగించవద్దని, నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని డి యస్ పి సూచించారు. రౌడీ షీటర్లు దూరంగా వెళ్లితే ఎక్కడ కు వెళుతుంది పోలీసులు కు త ప్పకుండా తెలియచేయాలిని తెలిపారు. ఈ కార్యక్రమం లో టౌన్ సి ఐ శేఖర్ బాబు, రూరల్ యస్ ఐ మనోజ్ కుమార్, టూ టౌన్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం రాజు, ఏఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## నూతన పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గూడూరు మేజర్ న్యూస్** బనిగిసాహెబ్ పేట నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే బాలికల నూతన పాఠశాలను ఎం ఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రారంభించారు. ఆదివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం విశేష కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు. సిబ్బంది విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బిల్లు చెంచురామయ్య, నెలబల్లి భాస్కర్ రెడ్డి, అబ్దుల్ రహీమ్, ధనంజయరెడ్డి అరవ పార్వతయ్య గురుకుల సిబ్బంది ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 11,12 జిల్లా విద్యా శిక్షణ సంస్థలు

## సంస్కృతి కలలపై కళాఉత్సవ్ 2025

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న 9,10,11,12 తరగతులు విద్యార్థులకు సంస్కృతి కళల పై కళా ఉత్సవ్ 2025 పోటీలు డైట్ కళాశాల కార్వేటి నగరం నందు సెప్టెంబర్ 11,12 తేదీల యందు క్రింద తెలిపిన కళా రూపాల యందు పోటీలు నిర్వహించటం జరుగుతుంది. డైట్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళారూపాలు గాత్ర సంగీతం - వ్యక్తిగత - శాస్త్రీయ సంగీతం గాత్ర సంగీతం - బృందం- జానపద/భక్తి/ దేశభక్తి సంగీతం వాద్య సంగీతం- వ్యక్తిగత - శాస్త్రీయ రాగయుక్త సంగీతం వాద్య సంగీతం- వ్యక్తిగత - శాస్త్రీయ తాళం, వాద్య సంగీతం - బృందం - ఆర్కెస్ట్రా (జానపద/శాస్త్రీయ) నృత్యం- వ్యక్తిగత- శాస్త్రీయ నృత్యం నృత్యం - బృందం - ప్రాంతీయ జానపద/గిరిజన నృత్యం, నాటకం- బృందం - లఘు నాటకం/ పాత్రాభినయం / మూకాభినయం) దృశ్య కళలు- ద్విమితీయ- డ్రాయింగ్ పెయింటింగ్ దృశ్య కళలు- త్రిమితీయ- శిల్పకళ, దృశ్య కళలు - ద్విమితీయ, త్రిమితీయ- స్వదేశీ బొమ్మలు మరియు ఆటలు) నృత్యం, నాటకం, సంగీతం సమ్మిళితంగా సాంప్రదాయ కథ చెప్పడం. పై కళా పోటీల యందు విజేతలైన విద్యార్థులకు అక్టోబర్ 23 మరియు 24 తేదీల యందు రాష్ట్ర స్థాయి యందు నిర్వహించు కళా ఉత్సవ్ 2025 పోటీల యందు పాల్గొనుటకు పంపించుట జరుగుతుందని తెలియజేయడమైనది.

## నిరుపేద విద్యార్థులకు ఆర్థిక చేయూత

**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామం లోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడుపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నాయుడు వేంకటరమ ణారెడ్డి, సరోజనమ్మ దంపతుల కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఎంబేటి తనుష్ కుమార్, పలుకూరు లక్ష్మి గాయత్రి అనే ఇరువురు విద్యార్థులకు ఒక్కొక్క రికి పదివేల రూపాయలు చొప్పున ఇరవై వేల రూపాయలను సంస్థ ప్రతినిధులు వాకాని హేమంత్ కుమార్,తేజోవతి,శ్రీరామసేన అధ్యక్షుడు హరీష్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ధార్మిక,సేవా కార్యక్రమాలలో తమ వంతు సహాయాన్ని అందిస్తున్న శ్రీ సీతా రామధార్మిక సేవా సంస్థ ప్రతినిధులను,దాతలను అభినందించారు. కార్యక్ర మంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు, శ్రీరామసేన కార్యదర్శి శివకుమార్ మస్తానయ్య,వంశీ,వినయ్,రాజేష్,యోధ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ఆందోళన



**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదురుగా కార్మికుల సమస్యల పరిష్కారానికై నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు పదవరోజుకి చేరుకున్నాయి. ఈ దీక్షలకు వాకాడు డిపో ఎన్ఎంయు నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా సస్పెండ్ చేసిన కండక్టర్ శ్రావణ్ కుమార్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, వన్ బార్ 19 సర్క్యులర్ ను అమలు చేయాలని, డిపోలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు జోనల్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె అహ్మద్, రీజనల్ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య గూడూరు, వాకాడు అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, సంపత్, ప్రశాంత్, భాష, శ్రీనివాసులు, గౌస్, నారాయణ, సందాని, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన పోరాడుతాం

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**
**అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన**
**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**నాయుడుపేట,మేజర్ న్యూస్** ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని తన క్యాంపు కార్యాలయంలో సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య పార్టీ నాయకులతో కలసి అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించారు. వైసీపీ గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల పార్టీ పరిశీలకులుగా ఎంపికైన బిరేంద్ర వర్మను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీన సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం వరకు అన్నదాత పోరు భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో రైతులకు యూరియా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు అవసరమైనప్పుడు యూరియా అందుబాటులో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, నాయకులు కలికి మాధవరెడ్డి, ఓట్టూరు కిషోర్ యాదవ్, పాదర్తి హరినాద్ రెడ్డి, కటకం జయరామయ్య, బైనా మల్లికార్జునరెడ్డి, ప్రిస్కిల్లా, రత్న శ్రీ తదితరులు పాల్గొన్నారు.



### నేటి నుంచి రైతు సేవా కేంద్రాలలో యూరియా

# పంపిణీ

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా ఈనెల 8 నుంచి యూరియా పంపిణీ చేపడుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు. మండలంలో గల 12 రైతు సేవా కేంద్రాలకు సంబంధించిన రైతులకు వ్యవసాయ శాఖ , పోలీస్ శాఖల ఆధ్వర్యంలో యూరియా ఇవ్వడం జరిగితుందన్నారు. చౌడేపల్లి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు 81 టన్నుల యూరియా వచ్చిందనీ రైతు సేవా కేంద్రాలకు యూరియా వచ్చిందో ఆ కేంద్రంకు సంబంధించిన రైతులకు మాత్రమే యూరియా ఇవ్వడం జరుగుతుం దన్నారు. కాబట్టి ఆ పంచాయతీలకు చెందిన రైతులు మాత్రమే కావాలన్నారు. యూరియా తీసుకోవడానికి వచ్చే రైతులు వారి పట్టాధారు పాస్ పుస్తకము ఆధార్ కార్డ్ జిరాక్స్ లు తీసుకుని రావలిసిందిగా కోరారు. ఇప్పుడు వచ్చిన స్టాక్ ఎంతమంది రైతులకు వస్తుందో అంతమందికి ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చిన రైతులకు ఇప్పుడు వచ్చిన స్టాక్ సరిపోకపోతే మళ్ళీ తెప్పించి ఇవ్వడం జరుగుతుందన్నారు.

## అక్రమ క్వారీల ఆగడాలు సాగనివ్వం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో అక్రమ క్వారీల ఆటలు సాగనివ్వమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.బి సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. నియోజకవర్గంలో కొందరు ఇసుక, గ్రావెల్, గ్రానైట్ అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఆదివారం వెదురు కుప్పం మండలం కొమరగుంట పంచాయతీ బందార్లపల్లి గ్రామస్తులపై క్వారీ యాజమాన్యం దౌర్జన్యం చేయడం, అత్యంత కిరాతక చర్య అని అన్నారు. క్వారీ యాజమాన్యంపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ సైతం రైతులకు అండగా ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలకు తావు లేదని చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోంమంత్రి అనిత దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల విజ్ఞప్తులను కాదని క్వారీకి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల పట్టా భూముల్లో అక్రమంగా ప్రవేశించి దారి ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమన్నారు. అక్రమంగా రైతుల భూముల్లో ప్రవేశించిన క్వారీ యాజమాన్యాన్ని వదిలిపెట్టి అడ్డుకున్న రైతులపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. తప్పుడు కేసులు పెట్టడం వెనుక ఎవరి హస్తము ఉందో పోలీసులు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల సమీపంలో క్వారీలకు అనుమతులు ఇవ్వడం, గ్రామాల మధ్యలో టిప్పర్లు, ట్రాక్టర్లతో గ్రానైట్ తరలించడం చట్ట విరుద్ధమన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలను పరిశీలించి ప్రభుత్వానికి సమగ్రమైన నివేదిక ఇస్తామని సుధాకర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా బందార్లపల్లిలో గాయపడిన రైతులను ఆయన పరామర్శించినట్లు తెలిపారు.

## చంద్రగ్రహణం వలన దేశమ్మ దేవాలయం మూసివేత



**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలో కొలువైవున్న నేత్రప్రదాయని దేశమ్మ అమ్మవారి భక్తులకి తెలియజేయడం ఏమనగా చంద్రగ్రహణం వలన ఆదివారం మధ్యాహ్నం 2 రెండు గంటలకి అమ్మవారి గుడి మూసి వేయబడును తదుపరి సోమవారం ఉదయం ఏడు గంటలకి ఆలయ సహాయ కమిషన్, ఈఓ వెంకటేశ్వర్లు తెలుపుతున్నారు. ఆలయం శుద్ధిచేసి పుణ్యావాసనం అభిషేకము కార్యక్రమం అయిన తర్వాత భక్తులని అనుమతిస్తారు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందజేస్తారు.

## ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనది





**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనదని విశ్రాంత ఉపాధ్యాయుడు రాజారెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని స్థానిక భాస్కర హోటల్ నందు మన సమావేశమందిరంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయుడు రాజారెడ్డి, విజయం విద్యాసంస్థల అధినేత పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సమాజంలో జీవనోపాధి కోసం అనేక వృత్తులు నిర్వహించే వ్యక్తులు ఉంటారు కానీ ఉపాధ్యాయ వృత్తిలో అనేక మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ వారిని సమాజానికి ఉపయోగపడే నియోజకవర్గ పిచ్చిది అత్యున్నత అవకాశం ఉపాధ్యాయ వృత్తిలో మాత్రమే లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల్లో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారిలో 70మందికి సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణ, ట్రస్టీ లక్ష్మీప్రసాద్, జిల్లాలోని వివిధ పాఠశాల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## ఆదిపరాశక్తి ఆలయం మహా కుంభాభిషేక మహోత్సవంలో రోజా

**నగరి మేజర్‌న్యూస్:** ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం కూడా పూర్తిగా సహకరించిన మాజీ మంత్రి ఆర్.కే.రోజా. నిండ్రమండలం దళితవాడలో నూతనంగా నిర్మించిన మేల్మరువత్తూర్ ఆదిపరాశక్తి అమ్మవారి ఆలయం మహా కుంభాభిషేక మహోత్సవంలో మాజీ మంత్రి ఆర్కే.రోజా ఆదివారం పాల్గొన్నారు. ఆలయ పూజారులు విశేష పూజలు నిర్వహించి, వేద మంత్రాల మధ్య ప్రత్యేక ఆశీర్వాదాలు అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు. మహా కుంభాభిషేక మహోత్సవం అశేష సంఖ్యలో హాజరైన భక్తుల సమక్షంలో భక్తి శ్రద్ధలతో జరిగింది. మహా



కుంభాభిషేకానికి గతంలో ఆలయ అభివృద్ధికి తన సహకారం అందించారు. వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నేడు తిరుపతి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్స్అప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రముఖ మృదంగ విద్యాంసులు సుమతి సత్కారం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతిపురంలోని పాస్ మనోవికాస్ మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో విజయవాడకు చెందిన ప్రపంచ తొలి మృదంగ మహిళా విద్యాంసురాలు, పద్మశ్రీ అవార్డు గ్రహీత,ఘంటసాల మ్యూజిక్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ దండమూడి సుమతి రామమోహనరావును జ్ఞాపిక, శాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారు. పాస్ మనో వికాస్ కేంద్రంలో ఆదివారం గురుపూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మృదంగ విద్యాంసులను ఘత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం ఆమెచే పాస్ మనోవికాస్ కేంద్రం ఉపాధ్యాయులను సత్కరించారు. మృదంగ విద్యాంసురాలు సుమతి రామమోహనరావు ప్రదర్శించిన మృదంగ నాద వినోదం అందరినీ ఆకట్టుకుంది. ప్రముఖ గాత్ర విద్యాంసుడు జి.నాగేశ్వర శర్మచే ప్రదర్శించిన గాత్ర కచ్చేరి శ్రవణానందకరంగా సాగింది. వీరికి వయోలిన్పై బీపీఎస్.కృష్ణ, మృదంగంపై మారుతీ రఘురాం, మోర్సింగ్పై ఎల్.ప్రసాద్ చక్రటి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో పాస్ మనోవికాస్ సంస్థ ప్రతినిధి పీఎస్పీ, మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## వేణురెడ్డిని పరామర్శించిన కామిరెడ్డి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చెంబేడు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు బెల్లపు వేణురెడ్డి ని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్, వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పరామర్శించారు. ఆదివారం నాదు చెంబేడు గ్రామానికి విచ్చేసి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.కామిరెడ్డి సత్యనారాయణ వెంట వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం, వైస్ ఎంపిపి బెల్లపు వెంకట రాఘవ రెడ్డి,నాయకులు కృష్ణారెడ్డి, శ్రీపురం మునిరాజ, వైసీపీ మండల సోషల్ మీడియా అధ్యక్షులు మూరతొట్టి గణేష్ ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బీజేపీ నేత కోలా ఆనంద్‌కి ఘన సన్మానం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యత స్వీకరించిన అందరివాడు కోలా ఆనంద్‌కి కూటమి నాయకులు శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి ఆడిటోరియంలో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వక్తలు మాట్లాడుతూ కోలా ఆనంద్ గెలిచిన ఓడిన, అధికారం ఉన్న లేకపోయినా పార్టీలకు సంబంధం లేకుండా ఎవరు సహాయం అడిగినా కాదనుకుంటా శాయశక్తులు సహాయం చేస్తారని ఒక్కసారి పరిచయము ఏర్పడితే ఎన్ని సంవత్సరాల తర్వాత అయినా అందరిని పేరు పెట్టి ఆప్యాయంగా పలకరిస్తూ అందరి మనసులలో స్థానం సంపాదించిన వ్యక్తి అని కొనియాడారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, జిల్లా అధ్యక్షుల సామంచి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గరికపాటి చంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషేధరాజు, చిత్తూరు చిట్టి బాబు, తెలుగుదేశం నాయకులు ముని రాజా యాదవ్, కాసర రమేష్, వజ్రం కిషోర్, గుర్రప్ప శెట్టి, సుబ్బయ్య, విజయ్ కుమార్, జనసేన నాయకులు విజయ్, కొట్టె సాయి, బిజెపి జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, పదాధికారులు, సీనియర్ నాయకులు, యువ మోర్చా సభ్యులు, కోలా ఆనంద్ అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి బలోపేతం దిశగా వైకాపా : వజ్ర భాస్కర్‌రెడ్డి



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** వైయస్ కాంగ్రెస్ పార్టీని గ్రామీణ ప్రాంతాల్లో మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుందామని వైకాపా సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు వజ్ర భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల స్థాయిలో గడ్డం వారి పల్లి రోడ్డు లోని బైసాని కళ్యాణమండపంలో వైసిపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రతి గ్రామంలోనూ వైకాపా కు ప్రాతినిధ్యం వహించేలా నియమించుకోవా ల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యువకుల నుంచి రైతుల వరకు ప్రతి ఒక్కరిని కమిటీలో భాగస్వాములుగా చేసి వారి ద్వారా రాబోయే కాలంలో వైకాపా ఎలాంటి ఎన్నికలకు వెళ్లిన అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ల ఆదేశా లు ఉన్నాయన్నారు దీంతో రాష్ట్రంలోనే పుంగునూరును ఆదర్శవంతంగా తీసుకోవాలనే ఉద్దేశం వైకాపా అధిష్టానం భావిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో పనిచేసి వైకాపాకు ఎదురుగా నిలచే ఏ పార్టీకైనా డిపాజిట్లు గల్లంతు అయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు గల్లంతయ్యేలా చూడాలని కనీసం డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేసి వైకాపాను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పార్టీ విధి విధానాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ, రాష్ట్ర వైకాపా నాయకులు మిద్దింటి కిషోర్, కళ్యాణ్ భరత్, చౌడేపల్లి మండల ఇన్చార్జి చంగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు, కూరపర్తి అంజిబాబు, రుక్మిణమ్మ వెంకటరెడ్డి, అనుప్రియ, భాస్కర, హరీష్ రాయల్ ,పవన్ రాయల్, సుబ్రమణ్యం రాజు, రవి చంద్రారెడ్డి, షంషీర్ భాష, శ్రీరాములు, రాంబాణం శ్రీనివాసులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## మహా పూర్ణాహుతితో ముగిసిన శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన పవిత్రోత్సవాలు ఆదివారం మహాపూర్ణాహుతితో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు ఆల యంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం శాస్త్రోక్తం గా మహాపూర్ణాహుతి, శాంతి హోమం, కుంభప్రోక్షణ, నివేదన చేపట్టారు.



**చక్రస్నానం**

ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీకృష్ణ స్వామి ముఖ మండపంలో అమ్మవారి తో పాటు శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ కు శా స్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఆ తర్వాత చక్రత్తా ళ్వార్‌ను పల్లకీపై ఊరేగింపుగా పద్మపుష్కరిణి వద్దకు తీసుకెళ్లి శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 2.15 గంటలకు ఆలయ తలుపులు మూసివేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపర్డెంట్లు రమేష్, శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, శ్రీ సుభాష్ , విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో చెరుకు తోట దగ్ధం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో వెదురుకుప్పం మండలం తెట్టు గుంటపల్లి గ్రామంలోని గురు ప్రసాద్ ఎకరా చెరుకు తోట దగ్ధమైంది. బాధితుడు కథనం మేరకు తెట్టుగుంట పల్లి గ్రామంలో ఎకరా చెరుకు తోటను సాగు చేస్తుండేవారు. పంట అదునకు వచ్చే సమయంలో ఆదివారం 11 కేవీ విద్యుత్ తీగలు తెగిపడి ఎకరా చెరుకు తోట దగ్ధమైందన్నారు. వారం క్రితం కురిసిన వర్షాల కు పిడుగు పడి 11 కెవి వైరు దాదాపు తెగిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనిని సరిచేయాలని విద్యుత్ సిబ్బందికి రైతు తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఆదివారం సాయంత్రం విద్యుత్ వైర్లు తెగిపడి చెరుకు పంట పూర్తిగా కాలిపోయిందని బాధితుడు వివరించారు. జరిగిన విషయంపై సమగ్రమైన దర్యాప్తు జరిపించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని రైతు గురు ప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు

## క్వారీ తెచ్చిన రగడ-పలువురికి గాయాలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం, మేజర్ న్యూస్: వెదురుకుప్పం మండలం కోమరుకుంట పంచాయతీ బంధార్ల పరిధిలో గ్రానైట్ క్వారీ యాజమాన్యం కు గ్రామస్తులకు జరిగిన ఘర్షణలో ఆదివారంపలువురు గాయపడ్డారు. బందార్లపల్లి పరిధిలో గ్రానైట్ క్వారీ అనుమతులపై కొద్ది రోజులుగా స్థానికులు జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం క్వారీ యజమాన్యానికి, స్థానికులకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.దీంతోసుమారు 13 మంది స్థానికులపై కేసులు నమోదయింది. ఈ విషయంపై ఆదివారం ఉదయం క్వారీ యాజమాన్యానికి, బంధార్లపల్లి స్థానికుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఇరు వర్గాల వారికి గాయాలయ్యాయి. వాహనాలు సైతం ధ్వంసం అయ్యాయి.గాయపడిన వారిని తిరుపతికి గ్రామస్తులు తరలించారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో ఆ గ్రామంలో పోలీసులు నిఘా ఏర్పాట్లను చేశారు.

## గురువుని మించిన దైవం లేదు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** గురువుని మించిన దైవం లేదని మొదలియార్ సంఘం అధ్యక్షులు కందమోడి పళని అన్నారు. సెప్టెంబర్ 5 వ తేది న విన్నమాల మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న చిన్నంబేటీ. వరలక్ష్మి నాయుడుపేట మండలం ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసిన సందర్భంగా ఆదివారం నాయుడుపేట మొదలియార్ సంఘం ఘనంగా సన్మానం చేసారు. కార్యక్రమంలో కరీంభాయి చెంచు సుబ్రహ్మణ్యం మొదలియార్ గారు సాయిబాబా మొదలియార్ పల్లేటి రమణయ్య మొదలియార్, కూన మురళి మొదలియార్, లొడారి మురళి మొదలియార్ జయరాం మొదలియార్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రగ్రహణం కారణంగా టిటిడి స్థానిక ఆలయాల మూత

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్** చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి స్థానికాలయాలైన తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, అప్పలాయిగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయం, నారాయణ వనం, కార్వేటినగరం , ఒంటిమిట్ట, అమరావతి శ్రీ ఎస్వీ ఆలయం తదితర టిటిడి ఆలయాల తలుపులు మూసివేశారు. ఆదివారం రాత్రి 9.50 నుండి సోమవారం తెల్లవారు జామున 1.31 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటలు ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీగా వస్తోంది.

## ఉచిత నేత్ర చికిత్స శిబిరం

**పలమనేరు మేజర్ న్యూస్** ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ వారి సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరంనిర్వహించారు.వివిధ ప్రాంతాలకు చెందినమహిళలు పురుషులు 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించుకోగా ఇందులో కంటి ఆపరేషన్ల కొరకు 40 మందిని ఎంపిక చేసినట్లు డాక్టర్ తెలిపారు. వీరిని సోమవారం సాయంకాలం ప్రత్యేక బస్సులోచెన్నై శంకర్ నేత్రాలయం తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించితిరిగి వారి స్వస్థలాలకు పంపడంజరుగుతుందన్నారు. ఆపరేషన్ కు ఎంపికైన వారు ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా దుప్పటి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ప్రభ, సెక్రటరీ రామచంద్ర రెడ్డి, చిదంబరం బాబు,ఏరు గుత్తి బాలాజీ,క్లబ్ మెంబర్లు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

### -ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

**సూళ్లూరుపేట : మేజర్, న్యూస్** వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. సూళ్లూరు పేట ఎ. యమ్ సి మార్కెట్ చైర్మెన్ గా ఆకుతోట రమేష్ , మత్స్య శాఖ అధ్యక్షులుగా బొమ్మన శ్రీధర్, నియమితులైన సందర్భంగా ఆదివారం సాయంత్రం సూళ్లూరు పట్టణంలోని యస్ కె. యస్ కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన సన్మాన సభ కు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,, సూళ్లూరుపేట నియో జక వర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి మాజీ పార్ల మెంట్ సభ్యులు నెలవల సుబ్ర మణ్యం, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ, ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండే పాటి గంగా ప్రసాద్ పార్ధసారథి లకు సన్మాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయుడుపేట నూతన సహకార సంఘం అధ్యక్షులుగా నియమితు లైన జి ప్రభాకర్ నాయుడు, టిడిపి నేత కట్టా వెంకటరమణా రెడ్డి లతోపాటు పలువురు సహకార సంఘాల డైరెక్టర్లు,తెలుగుదేశం పార్టీ నాయ కులు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్ధసారథి దంపతుల తోపాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు శాలువా లు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా నియమితులైన వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్, మత్స శాఖ అధ్యక్షులు సంఘ ,డైరెక్టర్లు,రైతులకు అందు బాటులో ఉండి వారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేలా వ్యవసాయ సంఘాలు పనిచే యాలని సూచించారు. మన ప్రియతమ నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రైతుల పక్షి పాతిగా ఉంటూ వారి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న రైతులకు కావలసిన పని ముట్లు ను సకాలంలో అందిస్తున్న ఘనత చంద్ర బాబుకే దక్కిందని అన్నారు కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## గ్రహణం ఎఫెక్ట్-జన సంచారం నిల్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఆదివారం రాత్రి 9 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభం కానున్నడంతో వెదురుకుప్పం మండలంలో జనసంచారం లేకుండా పోయింది. మండలం లోని ప్రధాన కూడల్లో రాత్రి నిత్యం తొమ్మిది గంటల దాకా జనసంచారం ఉండేది. ఆదివారం రాత్రి చంద్రగ్రహణం కారణంగా అందరూ తొందరగా ఇండ్లకు చేరుకున్నారు. దీంతో రహదారులు బోసిపోయాయి.

# కార్మికులను దగా చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### ఐఎన్టీయూసీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రత్నకుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నిరంతర శ్రమజీవులైన కార్మికుల హక్కులు కల్పించి వారి అభివృద్ధికి చర్యలు చేపట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమై వారిని దగా చేస్తున్నాయని ఐఎన్టీ యూసీ తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ఎల్.రత్నకుమార్ విమర్శించారు. యూత్హోస్టల్లో ఆదివారం తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఐఎన్టీయూసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగుల పని భారం పెరగడంతో పాటు అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా యని మండపడ్డారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు విస్మరించి కార్మికులను దగా చేస్తోందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలతో వారి హక్కులను కాలరాస్తున్నాయని ధ్వజమెత్తా రు. ప్రభుత్వాలు హామీలు అమలుకు నోచకోకపోవడం దుర్మార్గమన్నారు. కార్మిక, ఉద్యోగుల సమస్యలను ప్రభు త్వాలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల హక్కుల సాధనే లక్ష్యంగా పోరాటం తప్పదని హెచ్చరించారు. ఉమ్మడి జిల్లాల్లో ఐఎన్టీయూసీ బలోపేతం చేయడంతో కార్మికుల్లో చైతన్యంతో ఐక్య పోరాటాలకు సన్నిద్ధం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ఎల్. రత్నకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనను యూనియన్ నేతలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఆర్. మురళీధర్, ఉపాధ్యక్షుడు ఎం.మోహన్ రెడ్డి ఎం.షఫీవుల్లా, ఎం.మురళి, మహిళా అధ్యక్షురాలు అనూష, శైలజ, పి.షణ్ముగం, శేఖర్, శ్రీనివాసులు, ఆటో యూనియన్, మెడికల్ కళాశాలలు, మీసేవ యూనియన్ నేతలు ఆనంద్, మురుగేష్, గౌడప్ప, శ్రీదేవి పాల్గొన్నారు.



# పలమనేరులో విజయవంతంగా పుస్తకంతో నడక

### పుస్తక పఠనం ప్రచారం కోసమే పుస్తకంతో నడక కార్యక్రమం

### పుస్తకాలు ఉన్న ఇండ్లన్నీ విశ్వవిద్యాలయాలే

### పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి.రమణ రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** మరో గ్రంథాలయ ఉద్యమం ద్వారా గ్రంథాలయాలకు పాఠకులను చేరువ చేయడం, విద్యార్థులకు పుస్తక పఠనం పట్ల ఆసక్తిని కలుగజేయడం, సంచార గ్రంథాలయాల ఏర్పాటు, ఇంటింటా గ్రంథాలయాలను నెలకొల్పటం మంచి సమాజ నిర్మాణం కోసం మంచి పుస్తకాలు నిర్మాణాత్మక శక్తిని సంకల్ప బలాన్ని అందిస్తాయని, అన్ని వయసుల వారు గ్రంథాల యాలను సద్వినియోగం చేసుకోవాలని పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి.రమణారెడ్డి, స్థానిక రచయిత పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజి అన్నారు. పలమనేరు రచయితల సంఘం, పలమనేరు గ్రంథాల యం, ఇతర సాంస్కృతిక సంఘాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన పుస్తకంతో నడక కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం వారు సంయుక్తంగా ప్రారంభించారు. గ్రంథాల యాలు ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తుని తీర్చిదిద్దు కోవచ్చుని, భాష సంస్కృతులతో పాటు వ్యక్తిత్వ వికాసానికి పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడ తాయని గ్రంథాలయ అధికారి హేమ కుమార్, బహుజన విజ్ఞాన వేదిక నాయకులు మిఠాయి యుగంధర్ బాబు అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని ఒకరోజు ముందుగా ప్రజలందరికీ కూడా పుస్తక పఠనం పట్ల ఆసక్తిని కలుగజేసేందుకే పుస్తకంతో నడక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పలమనేరు రచయితల సంఘం కార్య దర్శులు డి.కుమారస్వామి రెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి అన్నారు. పుస్తక పఠనం ఆవశ్యకత గురించి గ్రంథాలయాలను అభివృద్ధి చేసుకోవడం గురించి ప్రతి ఇంట్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసుకోవడం గురించి ఆటో ద్వారా ప్రచార కార్యక్రమాన్ని పలమనేరు పట్టణ వీధుల గుండా నిర్వహించారు. ప్రపంచాన్ని మార్చే శక్తి పుస్తకానికి ఉందని చెబుతూ మంచి వ్యక్తిత్వం, మంచి సమాజం పుస్తకం ద్వారానే ఏర్పడుతుందని తెలియజేస్తూ పెద్ద సంఖ్యలో పాఠకులు రచయితలు విద్యార్థులు పుస్తకాలను చేత పట్టుకొని పుస్తకంతో నడక కార్యక్ర మంలో పాల్గొన్నారు. పురవీధుల గుండా పుస్తకంతో నడక కార్యక్రమం కొనసాగించారు. తెలుగు సాహిత్య సాంస్కృ తిక సమితి అధ్యక్షుడు పి.తులసినాథం నాయుడు, రైతు సంఘం నాయకుడు ఉమాపతి,గ్రామ సేవా సమితి, శివాడి వి.రామమూర్తి, వి.ధనంజయ, రిటైర్డ్ హెడ్మాస్టర్ తాతయ్య, రచయితలు డాక్టర్ మల్లిచెట్ల దేవేంద్ర , చంద్ర శేఖరయ్య దోర్నాధుల సిధార్థ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సోమ సుందర్ రెడ్డిలు పాల్గొన్నారు. మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా పుస్తక పఠనాన్ని ప్రోత్సహించేం దుకు నినాదాలతో ప్లకార్డులతో పుస్తకాలతో పుస్తకంతో నడక కార్యక్రమం కొనసాగింది. గ్రంథాలయాలను అభివృద్ధి చేసుకుందాం పుస్తకాలు చదువుదాం మనుష లుగా ఎదుగుదాం సెల్ ఫోన్ వదులుదాం, పుస్తకం చేతబడుదాంపుస్తకాలు అజ్ఞాత గురువులుమంచిపుస్తకాలు :అమ్మా నాన్నా గురువు దైవం లాంటివి పిల్లల చేత పుస్తకాలు చదివించాలి. ఇంటింటా గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవాలి అన్ని పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకోవాలి. మనో వికాసం మంచి పుస్తక పఠనం. భవితకు పునాది బహుగ్రంథపఠనం అక్షర జ్ఞానం అంధకార నాశనంపుస్తకం పఠనంతిమిరంతో సమరం.అనే నినాదాలతో పలమనేరు పట్టణ పురవీధుల గుండా పుస్తకంతో నడక కార్యక్రమం కొనసాగింది. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాలను, సాహిత్య గ్రంథాలను రచయితలు విద్యార్థులకు బహుమతులుగా అందజేశారు.